www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
10 జూలై 2023
సంపుటి:1 సంచిక:260

# విశాల భారతి

తెలుగు దినపత్రిక




## టమాటాలకు బౌన్సర్లతో సెక్యూరిటీ

**విశాలభారతి-నేషనల్ బ్యూరో:**
హీరో హీరోయిన్లు, లేదా సెలబ్రిటీలు ఎవరైనా బయటకు వచ్చినపుడు, ఏదైనా ప్రైవేట్ ఫంక్షన్ జరుగుతున్నప్పుడు బౌన్సర్లు కనపడుతుంటారు. పబ్ లు, బార్ల దగ్గర గొడవలు జరగకుండా ఉండేందుకు కూడా బౌన్సర్లను ఉపయోగించుకుంటారు. కానీ ఉత్తర ప్రదేశ్ లోని వారణాశిలో ఓ కూరగాయల షాపుకి బౌన్సర్లు రక్షణగా నిలిచారు. ఈ వ్యవహారం ఇప్పుడు సోషల్

..మిగతా | 2 | లో





# ఆ సిట్టింగ్ లకు షాకిచ్చిన కేసీఆర్..!

## కేసీఆర్ చేతికి ఫైనల్ సర్వే నివేదికలు

- 5 జిల్లాల్లో సిట్టింగ్ లపై తీవ్ర వ్యతిరేకత
- ప్రగతి భవన్ కు క్యూ కడుతున్న ఆశావహులు
- తమకు టికెట్ రాకపోతే పరిస్థితేంటని ఎమ్మెల్యేల చర్చలు
- ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ నేతల టచ్ లో కొందరు సిట్టింగ్ లు
- ఎమ్మెల్యేల కొంపముంచిన దళితబంధు అవినీతి

**తెలంగాణ బ్యూరో- విశాల భారతి :**
బీఆర్ఎస్ పార్టీలో సిట్ల లొల్లి మరో కీలక మలుపు తిరిగింది. బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఆ పార్టీ సిట్టింగ్ లకు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైన గెలిచి అధికారంలోకి రావాలని వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నారు. దూకుడుమీదున్న కాంగ్రెస్, బీజేపీలకు ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వకుండా అడుగులు వేస్తున్నారు. ప్రగతి భవన్ వేదికగా రహస్య నివేదికలపై చర్చలు జరుపుతున్నారు. ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తానని వాళ్లంతా సిట్టింగ్‌లేనని పదే పదే మీడియా ముందు చెప్పే గులాబీ బాస్ మాటల వెనుకు వేరే వ్యూహాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**వారికిస్తే.. ఫలితాలు తారుమారే**

రహస్యంగా నియోజకవర్గాలలో ఫైనల్ సర్వే ఫలితాలు ఇప్పుడే ఒక్కోటిగా వస్తున్నట్లు సమాచారం. సిట్టింగ్ లందరికి సీట్లు ఇస్తానని ఇటీవల పెద్దసారు చెప్పిన మాటతో సిట్టింగ్‌లు కాస్త రిలీఫ్ అయ్యారు. కానీ తాజాగా కేసీఆర్ ఇచ్చిన షాకుతో వారు తలలు పట్టుకుంటున్నారు. బాంబ్ లాంటి వార్త బయటికొచ్చింది. ఇటీవల పార్టీ ప్రత్యేకంగా చేయించిన సర్వేలో 30 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు

..మిగతా | 2 | లో



### కాంగ్రెస్ మీటింగ్‌లో

## కూచకుళ్ల

- త్వరలో పార్టీ మారబోతున్నారని ప్రచారం
- ఇప్పటికే కుమారుడు జంప్
- ప్రియాంక సమక్షంలో తండ్రి, కొడుకులు చేరే చాన్స్

**నాగర్ కర్నూల్ విశాలభారతి:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ లో కనిపించడం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. ఆయన కుమారుడు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నానని ప్రకటించినప్పటికీ.. బీఆర్ఎస్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలో త్వరలోనే కూచకుళ్ల బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారన్న ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే మాజీ మంత్రి జూపల్లి బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు. తాజాగా బీఆర్ఎస్ నేత దామెదర్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. నాగర్ కర్నూలులో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వంశీచంద్ రెడ్డి ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ విషయం కాస్త ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజులుగా కూచుకుళ్ల

..మిగతా | 2 | లో




## నడ్డా అధ్యక్షతన హైదరాబాద్‌లో కీలక భేటీ

**తెలంగాణ బ్యూరో-విశాల భారతి:**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన 11 రాష్ట్రాల అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శుల సమావేశం జరుగుతోంది. త్వరలో జరగబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు, పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అవలంబించాల్సిన అంశాలపై నేతలు చర్చిస్తున్నారు. హైదరాబాద్ చేరుకున్న జేపీ నడ్డాకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశానికి భాజపా నాయకులు బీఎల్ సంతోష్, బండి సంజయ్, ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, డీకే అరుణ, ఎంపీ లక్ష్మణ్, ఈటల సహా ముఖ్య నేతలు

..మిగతా | 2 | లో


## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేసీఆర్ దంపతులు

- ఎమ్మెల్సీ కవిత కూడా

**తెలంగాణ బ్యూరోవిశాల భారతి :** తెలంగాణలో ఆషాఢ మాసమంతా బోనాల జాతర ఉంటుంది. తొలిఏకాదశి ముగిలిన తర్వాత బోనాల జాతర మొదలవుతుంది. ఈ నెలంతా హైదరాబాద్ నగరమంతా బోనాలు చేసుకుంటారు. వర్షాకాలంలో చేసుకునే ఈ పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ కాలంలో జ్వరాలు, అంటు వ్యాధులు వ్యాపిస్తాయి. అలా జరగకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటూ అమ్మవారికి బోనం సమర్పిస్తే అంతా మంచి జరుగుతుందని రాష్ట్ర ప్రజల నమ్మకం. పండగ రోజున అమ్మవారికి నిష్టగా బోనం అలంకరించి అందులో నైవేద్యం వండి డప్పుచప్పుల్లతో అమ్మవారికి బోనం సమర్పిస్తారు. బోనాలు అంటేనే గుర్తుకు వచ్చేది గోల్కొండ, లష్కర్. తెలంగాణ

..మిగతా | 2 | లో





## తానా సభలో తన్నుకున్నారు

- తారక్ ఫ్యాన్స్ x లోకేశ్ ఫ్యాన్స్
- పిడిగుద్దులతో ఫైటింగ్

**ఆంధ్రప్రదేశ్ బ్యూరో విశాలభారతి:** అమెరికాలో నిర్వహిస్తున్న తానా సభల్లో టీడీపీ నేతలు పరువు పోగొట్టుకున్నారు. అక్కడి మీటింగ్ లో జూనియర్ ఎన్టీఆర్, లోకేశ్ అభిమానుల మధ్య ఫైట్ నడిచింది. ఇరు పక్షాల కార్యకర్తలు కొట్టుకోవడంతో నిర్వాహకులు విస్తుపోయారు. చాలా రోజులుగా ఏపీలో జూనియర్ ఫ్యాన్స్, టీడీపీ కార్యకర్తల మధ్య గ్యాప్ నెలకొన్న విషయం తెలిసిందే. ఈ లొల్లి తాజాగా అమెరికా దాకా పాకింది. ఏపీలో ఎక్కడ చంద్రబాబు సభలు పెట్టినా.. అక్కడ కచ్చితంగా జూనియర్ ఎన్టీఆర్

..మిగతా | 2 | లో

### బరాబర్ రాజకీయాలు

## మాట్లాడుతా..

- గవర్నర్లు పాలిటిక్స్ చర్చించొచ్చు
- గవర్నర్ తమిళిసై సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ విశాల భారతి:** గవర్నర్లు రాజకీయాలపై మాట్లాడకూడదని, కామెంట్లు చేయకూడదని కొందరు రాజకీయ నాయకులు తరచుగా అంటుంటారు. అయితే ఈ విషయంపై తెలంగాణ గవర్నర్, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఘాటుగా స్పందించారు. రాజకీయాలు మాట్లాడే హక్కు గవర్నర్లకు కూడా ఉందన్నారు. రాజకీయ చర్చల్లో పాల్గొనడానికి పార్టీల నేతలకు ఎంత హక్కు ఉందో, గవర్నర్‌లకు అంతే హక్కు ఉందన్నారు. తమిళనాడు బీజేపీ చీఫ్ కె. అన్నామలై

..మిగతా | 2 | లో



## 'తొందర పడకు చంద్రశేఖర్'

### మాజీ మంత్రికి ఈటల సూచన

**హైదరాబాద్‌విశాల భారతి :** మాజీ మంత్రి, బీజేపీ నేత ఎ.చంద్రశేఖర్‌తో ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమావేశమయ్యారు. చంద్రశేఖర పార్టీని వీడుతున్నారనే వార్తల నేపథ్యంలో ఆయన నివాసానికి వెళ్లిన ఈటల.. తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. భాజపాలో ఎదురైన ఇబ్బందులను ఈటలకు చంద్రశేఖర్ వివరించారు. పార్టీలో చేరి రెండున్నర ఏళ్లయినా ఎలాంటి పదవి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. చంద్రశేఖర్, తాను తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేశామని, తమకు ఉమ్మడి ఎజెండా ఉందన్నారు. కేసీఆర్‌ను గద్దె దించడం కోసం కలిసి పనిచేస్తామన్నారు.



వరంగల్ రీజియన్ వరకే ప్రధాని మోదీ మీటింగ్ జరిగిందని.. అందువల్లే చంద్రశేఖర్‌కు పాస్ రాలేదన్నారు. అంతే తప్ప మరొకటి కాదన్నారు. పార్టీ బాగుండాలని ఈ భేటీలో చర్చ చేసినట్లు మాజీ మంత్రి చంద్రశేఖర్ చెప్పారు. పార్టీని ఎలా బాగు చేయాలో చెప్పానన్నారు.

# టమాటాలకు బౌన్సర్లతో సెక్యూరిటీ

మొదటిపేజీ తరువాయి

మీడియాలో వైరల్ గా మారింది.

**టమాటాల కోసం..**

దేశవ్యాప్తంగా టమాటా రేటు ఆకాశాన్నంటిన నేపథ్యంలో పలుచోట్ల కూరగాయల షాపుల్లో దొంగలు పడ్డారు. మిగతా వాటిని అక్కడే వదిలేసి కేవలం టమాటా, మిర్చిని ఎత్తుకెళ్లిన ఉదాహరణలున్నాయి. కర్నాటకలో టమాటా తోటలో దొంగలు పడి 3 లక్షల రూపాయల విలువైన పంటను ఎత్తుకెళ్లిన సంఘటన కూడా సంచలనంగా మారింది. దీంతో యూపీ వ్యాపారి బౌన్సర్లతో రక్షణ ఏర్పాటు చేసుకున్నారు. తన షాపుకి వచ్చే కస్టమర్లు టమాటాలకోసం కొట్టుకుంటున్నారని, కొంతమంది తెలివిగా వాటిని సంచిలో వేసుకుని వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సీసీ కెమెరాలు పెట్టినా కూడా పోయిన టమాటాలను రాబట్టుకోవడం కష్టంగా మారిందని, అందుకే దొంగతనాలకు అవకాశం లేకుండా బౌన్సర్లతో రక్షణ ఏర్పాట్లు చేసుకున్నానని చెప్పాడు.

# కాంగ్రెస్ మీటింగ్‌లో కూచకుళ్ల

మొదటిపేజీ తరువాయి

దామోదర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరుతారని ఊహాగానాలు వస్తున్న విషయం తెలిసిందే. ఆయన మాత్రం బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు విధిగా హాజరవుతూ వస్తున్నారు. కొన్ని రోజుల క్రితం గద్వాలలో జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు కూడా దామోదర్ రెడ్డి హాజరయ్యారు. తాజాగా బీఆర్ఎస్ సర్కారు మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా బాధితులకు పంపిణీ చేశారు. కానీ ఇప్పుడు దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొనడం చర్చకు దారితీసింది. దీంతో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఆయన కుమారుడు రాజేశ్ రెడ్డి అనధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్థానిక నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# నడ్డా అధ్యక్షతన హైదరాబాద్‌లో కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి

హాజరయ్యారు. భాజపా రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్న జేపీ నడ్డా.. పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తూ లోపలికి వెళ్లారు. భాజపాలో అసంతృప్త నేతలను బుజ్జగించే పూర్తి బాధ్యతలను ఈటల రాజేందర్‌కు అప్పగించారు. సమావేశం కోసం రాష్ట్ర నాయకత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

# బరాబర్ రాజకీయాలు మాట్లాడుతా..

మొదటిపేజీ తరువాయి

ఇటీవల మాట్లాడుతూ.. గవర్నర్లు రాజకీయాల గురించి చర్చించడం మానుకోవాలన్న వ్యాఖ్యలకు తమిళిసై కౌంటర్ ఇచ్చారు.

కోయంబత్తూర్ ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ అంశాలపై మాట్లాడే హక్కు గవర్నర్ లకు ఉందన్నారు. తమ అభిప్రాయాలను వెల్లడించే హక్కు నేతలకు ఉన్నట్లే గవర్నర్లకు ఉందని స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి రాజకీయాలు చేస్తున్నారని, మంత్రులు, ప్రభుత్వంపై మాట్లాడటం సరికాదన్నారు అన్నామలై. గవర్నర్లు రాజకీయాలు చేయకూడదని, వారు రాజకీయ అంశాలకు దూరంగా ఉండాలనే తరహాలో అన్నామలై కీలక వ్యాఖ్యలు చేశారు. గవర్నర్లు మీడియాకు దూరంగా ఉండాలని, తరచుగా మీడియాతో మాట్లాడకూడదని అన్నామలై చేసిన వ్యాఖ్యలు ఇటీవల దుమారం రేపాయి.

తెలంగాణలో సైతం గవర్నర్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. రాష్ట్ర నూతన సచివాలయం ప్రారంభోత్సవానికి గవర్నర్ తమిళిసైని ప్రభుత్వం ఆహ్వానించలేదు. రాష్ట్ర అవతరణ దినోత్సవానికి సైతం పిలుపు రాలేదని గవర్నర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం లేకుండా ఓ సెషన్ జరిపించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ నెల 28వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ కొత్త పార్లమెంట్‌ను ప్రారంభించారు. ఆ సమయంలోనూ గవర్నర్ తమిళిసై ఘాటుగా స్పందించారు. ప్రధాని చేతుల మీదుగా కాకుండా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నూతన పార్లమెంట్ ప్రారంభిస్తే బావుండేదని బీఆర్ఎస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు గగ్గోలుపెట్టాయి.

# తానా సభలో తన్నుకున్నారు

మొదటిపేజీ తరువాయి

ఫోటోలు ప్రదర్శించడం.. "జై ఎన్టీఆర్" అంటూ నినదించడం జరుగుతూనే ఉందనేది తెలిసిందే. అయితే అది అమెరికాకూ పాకిందనే వీడియో ఒకటి ఆన్ లైన్ లో హల్ చల్ చేస్తుంది . ఈ మధ్యకాలంలో విజయవాడ గుడివాడల్లో టీడీపీ బహిరంగ సభల్లో మచిలీపట్నం బహిరంగ సభలోనూ కొంతమంది నందమూరి అభిమానులు... జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు ఫోటోలూ ప్రదర్శిస్తూ... "జై ఎన్టీఆర్" అని నినదించినట్లు కథనాలొచ్చిన సంగతి తెలిసిందే. అయితే అది గుంటూరు విజయవాడ గుడివాడకు మాత్రమే పరిమితం కాలేదని తెలుస్తుంది. తాజాగా అమెరికాలోని ఫిలడెల్ఫియాలో "తానా" సభలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే వీటిలో పాల్గొనేందుకు పలువురు టిడిపి అభిమానులు ఆంధ్రానుంచి వెళ్లగా.. అమెరికాలో ఉండే టిడిపి కార్యకర్తలు చంద్రబాబు అభిమానులు సైతం హాజరయ్యారని తెలుస్తుంది.

ఈ సమయంలో... టీడీపీ తెలుగు తమ్ముళ్లు అమెరికాలో కొట్టుకున్న ఒక వీడియో వైరల్ అవ్వుతుంది. ఇందులో భాగంగా... ఆ మీటింగ్ లో కొందరు తెలుగు తమ్ముళ్లు "జై ఎన్టీఆర్" అంటూ నినాదం చేశారని దీంతో అందుకు ఏమాత్రం అంగీకరించని లోకేశ్ అభిమానులు ఆగ్రహించారని.. ఫలితంగా "జై ఎన్టీఆర్" అన్నవారి పై దాడికి దిగారని తెలుస్తుంది!

ఈ సభ టిడిపికి అనుకూలంగా ప్రచారం చేసేందుకు.. పార్టీ కి హైప్ తేవడానికి ఏర్పాటు చేసినందున ఇక్కడ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తావన ఎందుకు? అసలు ఆయనకు తెలుగుదేశానికి ఏమి సంబంధం? అంటూ ఫైరయిన కొంతమంది లోకేష్ అభిమానులు "జై ఎన్టీఆర్"అని నినదించిన వ్యక్తిని మీదపడి కొట్టినట్లు చెబుతున్నారు.



# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేసీఆర్ దంపతులు

మొదటిపేజీ తరువాయి

ముఖ్య పండుగైనా బోనాలు రాష్ట్రంలో ఘనంగా వారం వారం జరుగుతున్నాయి. గతవారం గోల్కొండ బోనాలు జరగ్గా ఈ వారం లష్కర్ బోనాలు జరుగుతున్నాయి. అమ్మాయిలు బోనాలతో వచ్చి దర్శించుకుని సందడి చేశారు. అమ్మవారికి ఉదయం ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపులో పోతురాజులు నృత్యాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. సోమవారం రంగం జరుగుతుంది. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు ఘనంగా జరుతున్నాయి. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. సీఎం కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పించారు. మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్సీ కవిత దర్శించుకున్నారు. అమ్మవారికి బంగారు బోనం సమర్పంచి ప్రత్యేక పూజలు చేశారు. కేసీఆర్‌తో పాటు మంత్రులు తలసాని, ఇంద్రకరణ రెడ్డి ఈ వేడుకలో పాల్గొన్నారు.

# ఆ సిట్టింగ్ లకు షాకిచ్చిన కేసీఆర్..!

మొదటిపేజీ తరువాయి

సీట్లు ఇస్తే.. ఫలితాలు తారుమారవుతాయని తేలిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ విషయం బయటికి పొక్కడంతో సిట్టింగుల్లో మళ్లీ టెన్షన్ మొదలైందట. మరోవైపు ఆశావహులు కూడా ఈసారైనా సారు కనికరిస్తారేమో అని తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. తమకు టికెట్ రాకపోతే పరిస్థేంటి..? అని ఎమ్మెల్యేలు తమ అనుచరుల దగ్గర చర్చలు పెడుతున్నట్లు తెలుస్తోంది.

**దళితబంధులో అవినీతే**

**కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన దళితబంధు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆశలను వమ్ము చేసినట్టు తెలుస్తోంది. దళితబంధులో ఎమ్మెల్యే అవినీతి ప్రభావమే సీట్ల ఖరారు వెనుక ఉన్నట్లు సమాచారం. వాస్తవానికి ఆ మధ్య బీజేపీ, కాంగ్రెస్ ముఖ్యంగా వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పేదల సొమ్మును తిన్న ఎమ్మెల్యేలు వీరేనంటూ పేర్లతో సహా ఆయా నియోజకవర్గాల పర్యటనలో చెప్పుకుంటూ వచ్చారు. ఇందులో నిజమెంత..? అసలు ఆ సిట్టింగ్‌ల గ్రాఫ్ ఏ మాత్రం ఉంది..? అని మూడో కంటికి తెలియకుండా సీక్రెట్‌గా సర్వే చేయిస్తే అసలు విషయం బయటిపడిందట.**

**తొలి జాబితాతో స్పష్టత**

సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న ప్రకారం.. జులై 1518 మధ్యలో 80 మంది అభ్యర్థులతో తొలిజాబితాను కేసీఆర్ ప్రకటించబోతున్నారు. ఇదే విషయం గత నెలరోజులుగా జాతీయ మీడియా, తెలుగు రాష్ట్రాల ప్రముఖ చానెల్స్‌లో ప్రత్యేక కథనాలు వస్తున్నాయి. ఇక మిగిలిన స్థానాలకు కొత్త వ్యక్తులు, పొత్తుల్లో పంపకాల తర్వాత ఈ నెలాఖరున మరో జాబితా రానుందని ప్రచారం జరుగుతోంది. అయితే తాజాగా ఉమ్మడి జిల్లాల వారిగా చేసిన రహస్య సర్వే ప్రకారం 30 మంది సిట్టింగ్‌లపై పూర్తి వ్యతిరేకత ఉందని తేలినట్లు సమాచారం. వీటికి సంబంధించిన నివేదికలు కేసీఆర్ చేతికొచ్చాయట. దీంతో ఆ 30 మందిని పక్కనెట్టేయాల్సిందేనని ప్రగతి భవన్ పెద్దలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**ఈ జాబితా గురించే చర్చ**

సర్వేలో తేలిన సమాచారం మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నలుగురు, మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఇద్దరు, నిజామాబాద్ నుంచి ఇద్దరు, ఖమ్మం నుంచి ముగ్గురు, వరంగల్‌లో నలుగురు, మెదక్ నుంచి నలుగురు, కరీంనగర్ నుంచి ముగ్గురు, రంగారెడ్డి నుంచి నలుగురు, ఇక మిగిలిన వారు హైదరాబాద్, ఆదిలాబాద్‌కు చెందిన కొందరు సిట్టింగులని తెలిసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ జాబితా గురించే చర్చ జరుగుతోంది. అంతేకాదు.. బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్య కార్యకర్తలే ఈ సమాచారాన్ని వైరల్ చేస్తుండటంతో ఈ వార్తలు, సర్వేకు మరింత బలం చేకూరుతోంది.

**17మందికి ముందే లీకు**

ఇప్పటికే కేసీఆర్, హరీష్, కేటీఆర్‌లు జిల్లాల పర్యటనలో భాగంగా కొందరి పేర్లను ప్రకటించారు. మరి కొందరు ఆశావహులను ప్రగతి భవన్‌కు పిలిపించి మరీ టికెట్లు కన్ఫామ్ చేశారట. ఇలా సుమారు 10 నుంచి 17 మందికి ముందే చెప్పేశారు. ఇప్పుడు 30 మంది సిట్టింగులను ఎలా సర్దుబాటు చేయాలి..? అన్న విషయం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

**ఇతర పార్టీల్లోకి వెళతారా?**

సిట్టింగ్ ఎమ్మెల్యేకు సీట్ ఇవ్వకుంటే వారు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో వెళతారా. వాళ్ల బలం ఎంత. క్యాడర్ వారి వెంట వెళ్లే అవకాశం ఉంటారా? ఇలా అన్ని అంశాలను బేరీజు చేసుకునే పనిలో ప్రగతి భవన్ పెద్దలు సమాలోచనలు చేస్తున్నారని బీఆర్ఎస్ కీలక నేత ఒకరు మీడియాకు లీకు అందించారు. కాగా, వారందరికీ టికెట్ ఇవ్వమనే విషయం ఇప్పటికిప్పుడు చెప్పకుండా ఆగస్టులో జాబితా ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలియవచ్చింది. ఇలా వరుస కథనాలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో వణుకు మొదలైందట. కొందరు నష్ట నివారణ చర్యల్లో తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించగా.. మరి కొందరు సొంతంగా సర్వేలు చేయించి ఫలితాలతో గులాబీ బాస్ దగ్గరికెళ్లాలని భావిస్తున్నారట. ఈ 30 మందే కాకుండా ఇంకెంత మంది ఈ జాబితాలో ఉన్నరనే విషయం తెలియాలంటే మరికొన్నిరోజులు ఆగాల్సిందే.

# 'నువ్వు కొట్టినట్లు చెయ్యి..నేను పడ్డట్లు ఏడుస్తా'

- **ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్ మధ్య ఒప్పందం ఇదే**
- **బీజేపీ బీఆర్ఎస్ బీ టీం**
- **అందుకే కేసీఆర్ అవినీతి తెలిసినా అరెస్ట్ చేయట్లేదు**
- **వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల**




**హైదరాబాద్‌విశాల భారతి:** కేసీఆర్‌ను అరెస్ట్ చేయడానికి బీజేపీ మనసు రాదేందుకో అని వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. ప్రధాని మోడీ సీఎం కేసీఆర్‌ను కేడి అంటే.. మోడీని బోడి అని కేసీఆర్ అంటాడని విమర్శించారు. నువ్వు కొట్టినట్లు చెయ్యి, నేను పడ్డట్లు ఏడుస్త ఇదే ఇద్దరి మధ్య రహస్య ఒప్పందమని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ట్విట్టర్ వేదికగా... సీఎం కేసీఆర్ అవినీతిపై ప్రధాని మోడీ దగ్గర సమాచారం ఉంటే ఇన్నాళ్లు ఎందుకు విచారణ జరిపించలేదు? అని ప్రశ్నించారు. బీజేపీకి, బీఆర్ఎస్ బీ టీం కాకపోతే కేసీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదు అని నిలదీశారు. 'మాయల పకీర్ ప్రాణాలు చిలకలో ఉన్నట్టు.. కేసీఆర్ అవినీతి చిట్టా మీ దగ్గర ఉంది. మీకు నచ్చినట్లు కేసీఆర్‌ను ఆడిస్తుంటే, మీరు చెప్పినట్లు కేసీఆర్ ఆడుతున్నాడు.' అంటూ పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతి పై సాక్ష్యాధారాలు చేతుల్లో పెట్టుకొని యాక్షన్ తీసుకోక పోవడం రహస్య బంధానికి ప్రతీక అని విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కాంపై దూకుడు పెంచిన దర్యాప్తు సంస్థలు.. కేసీఆర్ బిడ్డ కవిత ప్రధాన సూత్రధారి అని తెలిసి కూడా ఒక్కసారిగా సైలెంట్ అవ్వడం మీ దోస్తానాలో భాగమని ఆరోపించారు.

**టీఎస్పీఎస్సీ స్కాంలో ఐటీ మంత్రి...**

టీఎస్పీఎస్సీ స్కాంపై కేంద్రం వేసిన ఈడీ విచారణలో ఐటీ మంత్రి లోపమే అని తెలిసి పట్టింపు లేకపోవడం మీరు మీరు ఒక్కటే అనడానికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని దోచుకు తిన్న కల్వకుంట్ల కుటుంబానికి బీజేపీనే అండా దండ అని తెలిపారు ."పైకి సిగపట్లు, లోపల చప్పట్లు" ఇదే రెండు పార్టీల దొంగ రాజకీయమని విమర్శించారు. నిజంగా కేసీఆర్ తెలంగాణ బిడ్డనే అయితే, బీజేపీతో వైరమే ఉంటే.. మోడీ రాష్ట్రానికి వస్తే ఎందుకు మొహం చాటేస్తున్నట్లు..? ప్రధానికి ఎదుటపడి ఎందుకు ప్రశ్నించనట్లు? విభజన హామీలపై అమీతుమీ అంటూ ఎందుకు పట్టుబట్టడం లేదు..? బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ, కేంద్రం ఇచ్చే ఉద్యోగాలు లాంటి విషయాల్లో ఎందుకు కేంద్రంపై దండయాత్రకు సిద్ధ పడటం లేదు? బీజేపీ బీఆర్ఎస్‌లు రెండు వేర్వేరు పార్టీలు కాదు. రెండు పార్టీలు కలిసి "బీజేపీ రాష్ట్ర సమితి" రాజకీయాన్ని నడుపుతున్నయ్ అని విమర్శలు గుప్పించారు.

# శ్రీకాళహస్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

- **ఆరుగురు దుర్మరణం**
- **తిరుపతి నుంచి శ్రీకాళహస్తి వెళ్తుండగా ఘటన**



**విశాలభారతి ఆంధ్రప్రదేశ్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మిట్టకండ్రిగ వద్ద కారు, లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు దుర్మరణంచెందారు. తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి ఏడుగురు ఎర్టిగా వాహనంలో బయల్దేరి వెళ్తుండగా ఓ లారీ అదుపుతప్పి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో నలుగురు మహిళలు, ఇద్దరు పురుషులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతడిని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో మృతులంతా ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. గాయపడిన భరత్ అనే వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన పోలీసులు అతడి నుంచి వివరాలు సేకరించి బంధువులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మృతులను రమేశ్, నరసింహమూర్తి, రాజ్యలక్ష్మి, శ్రీలత, అక్షయ, వెంకటరమణమ్మగా గుర్తించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం శ్రీకాళహస్తికి వెళ్లి వాయులింగేశ్వర స్వామి దర్శనం పూర్తి చేసుకొని తిరిగి విజయవాడ వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి వెళ్తుండగా మిట్టకండ్రిగ వద్ద ఎదురుగా వస్తున్న లారీని కారు ఢీకొట్టింది. అతి వేగమే ఈ దుర్ఘటనకు కారణమని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.



# తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి.

- **శ్రీవారి సన్నిధిలో మంత్రి సత్యవతి రాథోడ్.**

**తిరుమలవిశాల భారతి:** తిరుమల శ్రీవారిని రాష్ట్ర గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ ఆదివారం వీఐపీ బ్రేక్ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొని, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, వారు మరోసారి ముఖ్యమంత్రి కావాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు అత్యధికంగా పోడు భూములు అందించారని తెలిపారు. గిరిజన బిడ్డలను భూ యజమానులు చేసిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందన్నారు. గిరిజన అభ్యున్నతి కోసం 3,146 ఆదివాసి గూడాలు, తండాలను గ్రామ పంచాయతీలు చేయడం, ఆదివాసీ గూడేలు, తండాలకు 2 వేల కోట్లతో బీటీ రోడ్లు, గిరి వికాసం, గిరిజన ఆవాసాలకు త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు, దేశంలో ఎక్కడాలేని విధంగా గిరిజన గురుకులాలను ఏర్పాటు చేయడం, జనాభా దామాషా ప్రకారం గిరిజన రిజర్వేషన్ 10% పెంచడంతోపాటు, గిరిజనులకు పోడు భూముల పట్టాలు... ఇలా ఎన్నో అందించి కెసిఆర్ గిరిజన బాంధవుడుగా నిలిచారని కొనియాడారు.

# ఛత్తీస్‌గఢ్ మళ్లీ కాంగ్రెస్ దేనా?

- మరో సంచలన సర్వే రివీల్
- 90 స్థానాల్లో 60 కాంగ్రెస్ వేనా?



**వెబ్ డెస్క్ విశాలభారతి :** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. తాజాగా ఇందుకు సంబంధించిన ఓ సర్వే రివీల్ అయ్యింది. మొత్తం 90 స్థానాల్లో 60 స్థానాల్లో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఈ సర్వేలో తేలింది. ఈ ఏడాది చివర్లో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగబోతున్న సంగతి తెలిసిందే. తెలంగాణా చత్తీస్ గఢ్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ మిజోరంకు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. వీటిల్లో చత్తీస్ గఢ్ రాజస్థాన్ లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. మధ్యప్రదేశ్ లో కూడా 2018లో కాంగ్రెస్సే అధికారంలోకి వచ్చింది కానీ స్వయంకృతం వల్ల పోగొట్టుకుంది. కాంగ్రెస్ లోని అసంతృప్త వర్గాన్ని తెరవెనుక నుండి రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని పడగొట్టి అధికారంలోకి వచ్చింది.

**మిజోరం, తెలంగాణాపై కాంగ్రెస్ ఫోకస్**

ఇక మిజోరం తెలంగాణలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ గట్టి ప్రయత్నాల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రీ పోల్ సర్వే సంస్థలు ఉత్సాహంగా రంగంలోకి దిగేశాయి. ఇందులో భాగంగానే చత్తీస్ గఢ్ లో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ సర్వే నిర్వహించింది. ఇందులో మళ్ళీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని తేలిందట. మొత్తం 90 నియోజకవర్గాలుంటే ఇందులో 60 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సర్వేలో తేలింది.అధికార పార్టీలో ఏవో చిన్న చిన్న ఆధిపత్య గొడవలే తప్ప చెప్పుకోదగ్గ అవినీతి ఆరోపణలు లేకపోవటమే పెద్ద ప్లస్సయినట్లుంది. ఇదే సమయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మీద దేశవ్యాప్తంగా పెరుగుతున్న వ్యతిరేకత ప్రభావం చత్తీస్ గఢ్ లో కూడా ప్రభావం చూపినట్లుంది. చత్తీస్ గఢ్ అంటేనే ఎస్టీ జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రమని తెలిసిపోతోంది. ఇక్కడ ఎస్టీల్లో మెజారిటి వర్గాలు హస్తంపార్టీకే మద్దతుగా నిలుస్తున్నారట. రాష్ట్రంలోని బస్తర్ జిల్లాలోని 12 సీట్లూ ఇపుడు కాంగ్రెస్ చేతిలోనే ఉన్నాయి. రాబోయే ఎన్నికల్లో కొన్ని సీట్లు తగ్గినా మెజారిటి మాత్రం కాంగ్రెస్ దేనట.

**సుక్మా జిల్లాలో బలపడిన బీజేపీ**

సుక్మా జిల్లాలో 2018తో పోలిస్తే బీజేపీ బలపడినట్లు అనిపిస్తున్నా మెజారిటీ సీట్లు మాత్రం హస్తం పార్టీదేనట. రాయపూర్ జగదల్ పూర్ బిలాస్ పూర్ అంబికాపూర్ కోర్బా రాయగఢ్ ప్రాంతాల్లో కాంగ్రెస్ కు మెజారిటి తప్పదట. ఇక్కడ రాజపుత్ బనియా బ్రాహ్మిణ్ సింధీ పంజాబి మార్వాడీ సామాజికవర్గాల ప్రభావం కూడా కనిపిస్తుంది. ఓబీసీల్లో కుర్మీలు రెండో అతిపెద్ద సామాజిక వర్గం. ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ కుర్మీ సామాజికవర్గమే కాబట్టి వీళ్ళంతా కాంగ్రెస్ వైపే ఉన్నారు. మొత్తానికి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు అభివృద్ధి వల్లే రెండోసారి అధికారం దక్కే అవకాశాలున్నట్లు సర్వేలో తేలిందట.

# నియోజవర్గంలో మొదలైన ఎన్నికల సందడి

## పక్కా వ్యూహాలతో ముందుకు
## పినపాక నియోజకవర్గంలో వరుస పర్యటనలు,





**మణుగూరువిశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది నెలలే ఉండడంతో ముందస్తు ఎన్నికల ప్రచారంతో ప్రధాన పార్టీలన్నీ పల్లెబాట పట్టాయి. ఒక్కో పార్టీ ఒక్కో జెండాతో ఇప్పటినుండే ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలతో బిజీ అయ్యారు. దీంతో పినపాక నియోజకవర్గంలో రాజకీయ వేడి నెలకొంది. ఆయా పార్టీల నుంచి టికెట్లను ఆశిస్తున్న పలువురు నేతలు సైతం ప్రజల్లోకి వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాక్షేత్రంలో బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజా ఆకర్షణ పొందేందుకు ప్రతిపక్షాల నేతలు ఆయా పార్టీల అధిష్టానాల పిలుపుమేరకు పల్లెలను చుట్టేస్తున్నారు. టికెట్ మీద ఆశ పెంచుకున్న నేతలంతా పల్లెలు పట్టణాలు అని తేడా లేకుండా నేరుగా ఓటర్ వద్దకు వెళుతున్నారు. గత కొన్ని రోజులు రాజకీయ పార్టీల సందడి పల్లెల్లో వాడవాడనా కనిపిస్తోంది. నిత్యం ఏదో ఒక పార్టీ నేత ఏదో ఒక కార్యక్రమం పేరిట ప్రజల వద్దకు వస్తున్నారు. తమ తమ ప్రభుత్వాలు పాలన పార్టీ కార్యక్రమాలు లక్ష్యాలు పనితీరు వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షాల రాజకీయ నాయకులు తమ దూకుడును పెంచుతున్నారు. మరోవైపు ప్రజల్లో తమ పార్టీ నేతలపై ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఆయా నేతలు ఎవరికి వారే సర్వేలు చేయించుకుంటున్నారు. మరోవైపు పార్టీలు సైతం రహస్యంగా సర్వేలు చేపిస్తూ నేతల పనితీరును పరిశీలిస్తున్నాయి. దీనికి తోడు ఆ పార్టీలు తమ సర్వేలను తెప్పించుకొని పరిశీలిస్తున్నాయని ప్రచారం ఉన్న నేపథ్యంలో ఆశావాహులు దూకుడు పెంచుతున్నారు. నేతలు జనంలో ఉండాలన్న పార్టీ అధిష్టానాల ఆదేశాలను పాటిస్తున్నారు. ప్రజల మధ్య ఉంటూ తమ గెలుపునకు వ్యూహరచన చేస్తున్నారు. గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో పల్లెలు పట్టణాల్లో ప్రతిపక్ష పార్టీల నేతల హడావుడి కనబడుతుంది. కాంగ్రెస్ పార్టీ నేతలు నియోజకవర్గం పరిధిలో పల్లెల్లో పట్టణాల్లో ఇంటింటా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు రూ.4000 / రైతుబంధు రూ.15000/ వరికి గిట్టుబాటు ధర రూ.2500/ గ్యాస్ సిలిండర్ రూ.500 /ఇస్తామని హామీలు ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు.నియోజకవర్గంలో బిజెపి బలం పెంచుకునేందుకు మరింత దూకుడు పెంచింది. మండలాల్లో గ్రామాల్లో స్ట్రీట్ కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పాలనాను వివరిస్తూ బిజెపి నాయకులు ఇంటింటి ప్రచార నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు.

ఇక బీఆర్ఎస్ తాము చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా పార్టీ స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు విస్తృతంగా ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు వ్యక్తి గత సేవా కార్యక్రమాల్లో ఆశావాహులు నియోజకవర్గంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్య బాధ్యులతో పాటు ప్రధానంగా అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఇప్పటికీ ఆయా పార్టీలో ఉన్న ద్వితీయ శ్రేణి నేతలు చాప కింద నీరుల సచ్చుకుపోవడానికి ప్రయత్నిస్తున్నారు.

వ్యక్తిగత ప్రభల్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి తోడు ఆయా పార్టీలు సంబంధం లేకుండా ఇతర ఆశావాహులు సైతం పావులు కదుపుతున్నారు. సేవా కార్యక్రమాల పేరిట ప్రజల్లోకి వెళ్తున్నారు. వైద్య శిబిరాలను నిర్వహించడం స్వచ్ఛంద సేవ సంస్థల కార్యక్రమాల భాగస్వామ్యం అవడం, విరాళాలు ఇవ్వడం, సహాయం ఇదిలో ఉండగా మాజీ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రదాన అనుచరుడిగా ముద్రపడ్డ ఆయనను నిన్న మొన్నటి వరకు తన రాజకీయ భవిష్యత్తుపై ఏటో తెలుసుకోలేకపోయారు. కానీ పొంగులేటి హస్తం పార్టీ లో చేరడంతో ఆయన కూడా అతని వెంట ఉన్నారు. హస్తం పార్టీ ప్రజలకు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ ఉన్నారు. రాజకీయ భవిష్యత్తుపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్న ఆయన కార్యకర్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ అస్త్ర శాస్త్రాలకు పదులు పెడుతున్నారు. ఎలాగైనా ఎన్నికలలో గట్టెక్కాలని తన ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గత పరిచయాలను తోడు తనతో కలిసి వచ్చే అనుసర వర్గాన్ని నమ్ముకొని ముందుకు సాగుతున్నారు. మరోవైపు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి వ్యక్తిగత చారిస్మా తనకు కలిసి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు తాజా రాజకీయ పరిణామాలు నేపథ్యంలో ఈ పినపాక నియోజకవర్గం ప్రజలు ఎవరికి జై కొడతారో రానున్న ఎన్నికలలో తేలనుంది.



# కట్ట మైసమ్మ ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప..**

**నారాయణఖేడ్ విశాల భారతి:** గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం వల్ల రైతులు, పల్లెలు సంతోషంగా ఉంటాయని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని కట్ట మైసమ్మ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా జరుగుతున్న బోనాల ఉత్సవాల్లో సంగప్ప పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్టు చెప్పారు. వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండలని ఆయన అభిలషించారు.సంగప్ప వెంట బిజెపి నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధాకర్, సీనియర్ నాయకులు సంజు పాటిల్, సాయిరాం, నగిరేశం, పట్నం మాణిక్, ఆలయ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.




# నీరుపేదలందరికీ గృహ లక్ష్మి వర్తింపజేయాలి

- ఏజెన్సీలో యదేచ్చగా రియల్ ఎస్టేట్ వ్యాపారం
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**మణుగూరు విశాలభారతి:** నీరుపేదలందరికీ ఇంటి స్థలం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. ఆదివారం శ్రామిక భవనంలో ములకల ఉత్తం అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్ మండల కార్యదర్శి కొడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు ఉప్పతల నరసింహారావు, సత్ర పల్లి సాంబశివరావు, మడి నరసింహారావు, పిట్టల నాగమణి, బొల్లం రాజు, పల్లపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్
- జులై 14న చలో హైదరాబాద్




**మణుగూరువిశాలభారతి:** జూలై 14న మాదిగ హక్కుల దండోరా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి జిల్లా, నియోజకవర్గ,మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్ పిలుపునిచ్చారు. మాదిగ హక్కుల దండోరా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ మరియు ఉపకులాల జనాభా ఈ రాష్ట్రంలో అధికశాతం కలిగి ఉందని,పాలకుల కుట్రతో భాగంగా ఉద్యమం చీరికలు పేలికలయిందని అన్నారు. రాజ్యాధికారమే సామాజిక ప్రగతికి మూలం మన మధ్యన ఐక్యత లేకుండా చేయడమే పాలకుల నైజం, ఎస్సీ వర్గీకరణ ఒక్కటే మాదిగలు మరియు మాదిగ ఉపకులాలసమగ్రహణాభివృద్ధి పరిష్కారం కాదనేది స్పష్టం అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లే మన బ్రతుకులు చిధ్రమైనావి ప్రభుత్వాలు కాలరాస్తున్న మన హక్కులను సాధించడానికి మరో ఉద్యమానికి సిద్ధమవుదని పిలుపునిచ్చారు.




# బాలిక అదృశ్యం

**కురవి విశాలభారతి:** నిమ్మశెట్టి మమత (16) ఈ నెల 6న అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు ఆదివారం తెలిపారు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం కురవి గ్రామానికి చెందిన నిమ్మశెట్టి సునీత శ్రీను దంపతుల కుమార్తె నిమ్మశెట్టి మమత వయస్సు 16, గుర్తులు బ్లూ కలర్ డ్రెస్, వైట్ కలర్ చున్ని వేసుకుంది. సికింద్రాబాద్ నుండి విజయవాడ వెళ్ళే కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్లో మహబూబాబాద్ రావడానికి ఈ నెల 6న వరంగల్ రైల్వే స్టేషన్లలో ఎక్కింది. నేటి వరకు ఇంటికి రాకపోవడంతో కురవి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. సమాచారం తెలిసిన వారు ఈ ఫోన్ నెంబర్స్ 7893663480, 9701924720 కి కాల్ చెయ్యగలరని ఆమె తల్లిదండ్రులు కోరారు.

# ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు

- అక్రమ ఇసుక దందాను అరికట్టలేరా
- పట్టించుకోని టిఎస్ఎండిసి అధికారుల




**దుమ్ముగూడెం, విశాలభారతి:** ఏజెన్సీ ప్రాంతాల్లో సహజంగా లభించే ప్రకృతి సంపదను అక్రమంగా దోచుకుంటున్నారు. ఏజెన్సీలో గిరిజనులకు అనుగుణంగా భారత రాజ్యాంగం పీసా, వాల్టా చట్టాలను రూపొందిస్తే అవకాశవాదులు బినామీ కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి కోట్లు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ చట్టాలను అడ్డదారులలో తొక్కుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. గిరిజనులు ఆర్థికంగా నిలద్రొక్కుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం గోదావరిలోని ఇసుకను తోడుకునేందుకు గిరిజన సొసైటీలకు అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం గోదావరి నుండే ట్రాక్టర్ల ద్వారా ఒడ్డున డంపింగ్ చేయాలి కానీ ఇక్కడ బినామీ కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తిన కొంతమంది కాంట్రాక్టర్లు రైజింగ్ కాంట్రాక్టర్లు నిబంధనలు పాతరేస్తూ ఇష్టానుసారంగా ఇసుకను దందా చేస్తూ కోట్లు గడిస్తున్నారు.

**భారీ యంత్రాలతో డంపింగ్**

కాంట్రాక్టర్లు ప్రకృతి సంపదతో కోట్లు గడించాలనే లక్ష్యంతో అర్ధరాత్రి సమయంలో నడి గోదావరిలో భారీ యంత్రాలను పెట్టి టిప్పర్లతో లోడ్ చేసి బొడ్డుకు తరలించి డంపింగ్ చేస్తున్నారు ఇదేంటని ప్రశ్నించే వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు లేదంటే కొంతమంది మద్యం బిర్యానీ లకు ఎర్ర చూపి ప్రశ్నించే వారిపై దాడికి పాల్పడడానికి కూడా సిద్ధపడుతున్నారు. లారీ యజమానులు ప్రభుత్వం క్యూబిక్ మీటర్లకు నిర్ణయించిన ధర కోసం చెల్లించి డీడీలు తీస్తే వాటికి అదనంగా లారీ లోడింగ్ చేసినందుకు 15 వేల రూపాయలు సీరియల్ లేకుండా డైరెక్ట్ లోడింగ్ కి అదనంగా రూ. 500 / జెసిబి ఆపరేటర్ కి రూ .200 / పట్టా కట్టినందుకు రూ.700 / టిఎస్ఎండిసి సిబ్బంది ఆన్లైన్ డిడి ప్రింట్ తీసినందుకు వంద రూపాయలు అదనపు బకెట్ వేసినందుకు రూ .2000/ తీసుకుంటున్నారని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా ర్యాంపు నిర్వాహకులు వసూలు చేస్తున్నారని టిఎస్ఎండిసి సిబ్బంది దృష్టికి తీసుకెళితే అడిగిన డబ్బులు ఇవ్వకుంటే ఇసుక అధికలోడుతో లారీ వస్తుందని ఆర్టీవో అధికారులకు పట్టిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని డ్రైవర్లు వాపోతున్నారు..సొసైటీ ర్యాంపుల్లో జరిగే ఈ అక్రమాలను అరికట్టేది ఎవరని లారీ యజమానులు గ్రామస్తులు, ప్రజా సంఘాలు నాయకులు ప్రశ్నిస్తున్నారు. కంచే చేను మేసిన చందంగా అక్రమాలను అరికట్టాల్సిన టిఎస్ఎండిసి సిబ్బంది ఇసుక ర్యాంపు నిర్వహించే రైజింగ్ కాంట్రాక్టర్లతో చేతులు కలిపి దోచుకోవడం చూస్తుంటే ఎవరైనా ముక్కున వేసుకోక తప్పదు. ఆవు చేనులో మేస్తే దూడ గట్టును మేస్తుందా అనే చందంగా పెద్ద సార్లు ఏమి చేస్తే వారి సిబ్బంది కూడా అలానే చేస్తారంటూ పలువురు చర్చించుకుంటున్నారు. భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండల పరిధిలో పాత గొమ్ముర ఇసుక ర్యాంపు గతంలో సొసైటీ నుండి ప్రైవేటు యజమాని పర్మిషన్లతో నడుస్తున్న క్రమంలో ఈ ర్యాంప్ ని మరో వ్యక్తి ఎక్కువ వాటా దారిగా యాజమాన్యం బాధ్యతలు తీసుకొని ఏకంగా మూడు కోట్ల రూపాయలకు ఈ ర్యాంపుని కొనుగోలు చేసినట్లు ప్రజలే గుసగుసమన్నారు. అదేకాక అందులో కొందరు వాటాదారులు ర్యాంప్ వద్ద మరికొందరితో చర్చలు సజావుగానే జరుపుతున్నారు. ఈ మూడు కోట్లను ఆరు కోట్లు చేసే విధంగా యాజమాన్యం ఆలోచన చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ తరుణంలో ర్యాంపులో ట్రాక్టర్లతో చేసే డంపింగ్ కాస్త టిప్పర్ లారీలకి డైరెక్ట్ ర్యాంపులు జీరోలు ఎక్కుతున్న వైనం. టిప్పర్ లారీలతో డైరెక్టర్ లోడింగ్ చేసే డంపింగ్ పెడుతున్నా ర్యాంపు యజమాన్యం ఆన్లైన్ ద్వారా డిడి తీసుకుంటే 10. 500 /నుండి 12 వేల రూపాయలు ఖర్చు కోవడమే కాక లోడింగ్ డబ్బులు అంటూ మరో 2000 ఖర్చు కావడం సాధారణమే. ఈ ర్యాంప్ యజమాన్యం డైరెక్ట్ గా ఒక్క లారీకి జీరో ఇసుకను 700 రూపాయలకే అందిస్తున్నది దీంతో వ్యాపారం కి అలవాటు పడిన టిప్పర్ లారీల యజమాన్యం రోజుకి నాలుగు నుండి పది ట్రిప్పులు టిప్పర్లతో తోలుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అని మండలంలో ఆరోపణలలో గుప్పు మంటున్నాయి. ఇకనైనా జిల్లా మైనింగ్ టిఎస్ఎండిసి అధికారులు ఈ ర్యాంప్ లో జరుగుతున్న జీరో దందా పై కన్నేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# హుస్సేన్‌సాగర్‌ను శుభ్రంగా ఉంచాలి

- ఆ బాధ్యత ప్రభుత్వానిదే
- గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్




**హైదరాబాద్‌విశాల భారతి :** హుస్సేన్‌సాగర్ లాంటి సరస్సు చాలా రాష్ట్రాల్లో లేదని.. గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్.. 37వ సెయిలింగ్ వీక్ ముగింపు వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈనెల 5నుంచి 8వ తేదీ వరకు హుస్సేన్‌సాగర్‌లో పోటీలు జరగగా.. సీనియర్ ర్యాంకింగ్ ఈవెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి తమిళిసై ట్రోఫీలు అందజేశారు. ఎంతో మంది ప్రతిభ గల సెయిలర్స్‌ని హుస్సేన్‌సాగర్ ఇచ్చిందని చెప్పారు. హైదరాబాద్‌లో ఇంత అందమైన హుస్సేన్‌సాగర్ లేక్ ఉండటం అదృష్టమని.. తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. సాగర తీరంలో ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకి అభినందనలు తెలిపారు. సెయిలింగ్ పోటీల్లో ఆడవాళ్లు సైతం పోటీ పడటం సాధారణ విషయం కాదని చెప్పారు. మహిళలు జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఉంటారని.. సెయిలింగ్ అనేది జీవిత పాఠాలను నేర్పుతుందని తమిళిసై సౌందర రాజన్ వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే బిల్లులు తిరస్కరించా నీటిలో గాలిని తట్టుకొని పడవ నడపినట్లుగానే.. జీవితంలో కష్టాలను ఎదుర్కొని ముందుకు సాగాల్సి వస్తుందని తమిళిసై సౌందర రాజన్ వివరించారు. సెయిలింగ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కి పథకాలు వచ్చాయని పేర్కొన్నారు. రాబోయే ఆసియా, ఒలింపిక్ క్రీడల్లో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే హుస్సేన్‌సాగర్ పరిశుభ్రతపై గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హుస్సేన్‌సాగర్ తెలంగాణకి ప్రకృతి ఇచ్చిన ఒక గిఫ్ట్ లాంటిదని తమిళిసై సౌందర రాజన్ పేర్కొన్నారు. జాతీయ అంతర్జాతీయ సెయిలర్లు ఇక్కడ సెయిలింగ్ చేస్తూ ఉంటారని పేర్కొన్నారు. ఇలాంటి హుస్సేన్‌సాగర్‌ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత రాష్ట్ర సర్కార్‌పై ఉందని వివరించారు. ప్రభుత్వంతో పాటు ప్రజలపై కూడా బాధ్యత పంచుకోవాలని సూచించారు. గతంలో ఇక్కడ సెయిలింగ్ చేసేటప్పుడు పాములు, చేపలు, కప్పలు కనిపించేవని.. కానీ కాలుష్యం వలన ఇప్పుడు అలాంటివి కనిపించడం లేదని అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్సేన్‌సాగర్‌ని శుభ్రపరచాలని ఇందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే సంవత్సరం ఇలాంటి సమస్యలు లేవని చెప్పే విధంగా ఉండాలని ఆశిస్తున్నట్లు తమిళిసై సౌందర రాజన్ వెల్లడించారు.

# సిర్పూరు పేపర్ మిల్ యాజమాన్యంతో మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే కోనప్ప కుమ్మక్కు..

**-బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్..**



**కాగజ్ నగర్‌విశాల భారతి:** సిర్పూరు పేపర్ మిల్ యాజమాన్యంతో మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే కోనప్పలు కుమ్మక్కై,రహస్య ఒప్పందంతోనే కార్మికుల సమస్యలను పరిష్కరించడంలేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాగజ్ నగర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో సిర్పూరు పేపర్ మిల్ (ఎస్పీఎం) కార్మికులతో ఆదివారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ జేకే కంపెనీ యాజమాన్యం మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కోనప్ప చేతిలో బందీలై కార్మికుల కష్టాలు తీర్చడం లేదన్నారు. పేపర్ మిల్ లో పనిచేసే కార్మికులకు చెల్లించే వేతనాల్లో స్థానికులకు, స్థానికేతరులకు తీవ్ర వ్యత్యాసం ఉందన్నారు. ఎస్పీఎం కార్మికుల పిల్లలకు ఉచిత విద్య అందడం లేదన్న ఆయన కార్మికులకు సరైన వైద్యసేవలు కూడా అందడం లేదన్నారు. చివరకు కంపెనీలో పనిచేసే కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కూడా లేని దౌర్భాగ్యస్థితిలో పేపర్ మిల్ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కంపెనీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్న ఆయన కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.30 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కంపెనీలో పనిచేసే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సిర్పూరు పేపర్ మిల్ కు ప్రభుత్వం అనేక రాయితీలు ప్రకటించిన కార్మికులకు మాత్రం న్యాయం జరగడం లేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే కోనప్ప, పరిశ్రమల మంత్రి కేటీఆర్ కార్మికులు పక్షాన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ప్రభుత్వం ఎస్పీఎం కంపెనీ కార్మికుల ఎన్నికలు జరపడంలేదని ఆరోపించారు. కంపెనీ నుంచి వచ్చే కలుషిత గాలి,నీరుతో ఇక్కడి ప్రాంత ప్రజలను తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు.కార్మికుల పిల్లల చదువులకు నోట్ పుస్తకాలు కూడా కంపెనీ ఎందుకు పంపిణీ చేయడలేదన్నారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆషాడం మహంకాళీ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మహంకాళీ తల్లి దయ అందరిమీద ఉండాలని ఆయన వేడుకున్నారు. డప్పు చప్పులతో ర్యాలీగా బయలుదేరి మహంకాళీ దేవాలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. బోనాల ర్యాలీలో నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, నియోజకవర్గ అధ్యక్షులు రాం ప్రసాద్, దుర్గం ప్రవీణ్,సోయం చిన్నయ్య,మహిళా నాయకురాలు లీలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిపుత్రులను కోటీశ్వరులు గా చేసిన ఘనత కెసిఆర్ దే

- రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.



**నిజామాబాద్ బ్యూరో, విశాల భారతి:** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిచ్ పల్లి, జాక్రన్ పల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు పోడుపట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పోడుభూముల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ..నేడు శుభదినం గత వారం రోజుల నుండి పోడుభూముల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుంది, గిరిజనుల ప్రతి ఒక్కరి ముఖంలో సంతోషం వెల్లివిరుస్తుంది, దీనికి కారణం గౌరవనీయులు ముఖ్యమంత్రి కెసిఆర్అని అన్నారు. ఏం కేసీఆర్ ఆదేశాలమేరకు పోడుపట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సోదరులు చాలా ఏళ్ల నుండి పోడు భూములకు అక్కు కనిపించాలని వారి కోరిక మేరకు కెసిఆర్ కెసిఆర్ గారు పట్టాలు పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే ఏం వస్తది... అనే దానికి నిదర్శనం రైతుబంధు, రైతు బీమా, పోడుభూముల పట్టాలు, గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కే దక్కుతోందని అన్నారు.కళ్యాణ లక్ష్మి, వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్స్, గురుకుల పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థికి సంవత్సరానికి 1,25,000 రూపాయలు వెచిస్తుంది, ఆయన లేకుంటే ఈ పథకాలన్నీ వచ్చేవే కావని ఆవేదన వ్యక్తం చేశారు. పథకాల రూపకల్పనలో ఆయన ఆలోచన పెద్దదని, అందరికీ మేలు జరిగేలా ఆయన పథకాలు రూపొందిస్తారని అన్నారు. కేంద్రం కేసీఆర్‌తో జగడాలు పెట్టుకుంటున్నా.. గిరిజనులకు అటవీ భూముల హక్కుల కోసం పోరాడి పోడు పట్టాలు సాధించి పెట్టారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం లేకపోతే ప్రజలు అభివృద్ధికి దూరమవుతారని, ఆర్థికంగా దెబ్బతింటారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎకరం ధర ఐదారు లక్షలు దాటలేదని, కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు చేపట్టిన పథకాల ద్వారా పంటలు సమృద్ధిగా పండి భూముల ధరలు ఆమాంతం పెరిగాయన్నారు. ఈ లెక్కన ఇప్పుడిచ్చే పోడు భూముల విలువ ఎకరాకు 25 లక్షల వరకు పలుకుతుందన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజవకర్గంలో మొత్తం మూడు వేల మంది గిరిజనులకుగాను దాదాపు 1700 ఎకరాల పోడు భూములను పంపిణీ చేశారు. ఈ లెక్కన వీటి విలువ 425 కోట్ల వరకు ఉంటుందన్నారు. పక్కన ఉన్న మహారాష్ట్రలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు చూస్తే మన ప్రభుత్వం మనకు చేస్తున్న మేలు ఎంతో అర్థమవుతుందన్నారు. మహారాష్ట్రను పాలిస్తున్న బీజేపీ ఇక్కడ ప్రభుత్వాన్ని విమర్శిస్తుందని, ఇక్కడి పథకాలన్నీ తీసుకుంటూనే తిడుతుంటారని, ఇలాంటి వారిని కట్టడి చేయాలన్నారాయన. ప్రజలు దీవిస్తేనే ఎమ్మెల్యే అవుతారని, తన వద్దకు ఏజెంట్లు మధ్యవర్తిత్వం చేయరని, నేరుగా ప్రజలే వచ్చి పనులు చేయించుకుని పోతారని చెప్పారు. కానీ కొంతమంది బంజారా యువకులు సోషల్ మీడియాలో బిజెపి పార్టీ చేసే అసత్య పరచాలని నమ్ముతూ పార్టీకి భజన చేస్తున్నారు, బిజెపి పార్టీ వల్ల ప్రజలకు జరిగేది నష్టమే తప్ప లాభం లేదు, రిజర్వేషన్స్ ఉండవు, నిన్న జరిగిన మీటింగ్ లో నరేంద్ర మోధి గుజరాత్‌కు రూ. 20 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చారని, తెలంగాణకు మాత్రం కేవలం రూ. 500 కోట్ల నిధులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అన్ని విషయాల్లో మోసం చేయడం బిజెపి పార్టీకే చెల్లుతుంది. సంక్షేమ పథకాలు అసలే వద్దంటారు ఇకనైనా యువకులు మేలుకోవాలి, స్థానికంగా ఉన్న నాయకులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి దాసరి ఇంద్రా లక్ష్మీ నరసయ్య, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్ , ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయిల్, సీనియర్ నాయకులు కృష్ణ ,ఒడ్డేం నరసయ్య ,వివిధ గ్రామాల సర్పంచులు నరసయ్య, యూసఫ్ , సర్పంచులు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## దినేష్‌కి నివాళులర్పించిన మంత్రి, శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యేలు

**నార్కట్ పల్లి, విశాలభారతి:** నల్లగొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి కుమారుడు రెగట్టే దినేష్ గత సంవత్సరం ఔటర్ రింగ్ రోడ్డు పై జరిగిన కారు ప్రమాదంలో మరణించారు. ఆదివారం నార్కట్ పల్లిలోని శబరి గార్డెన్లో ప్రథమవర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్, గాధరి కిషోర్, ఎమ్మెల్సీ తక్కెళ్లపెల్లి రవీందర్, పల్లె రవికుమార్ లు దినేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శేఖర్ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన శాసనమండలి చైర్మన్ గుత్తా

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల పట్టణానికి చెందిన మందడి శేఖర్ రెడ్డి (మాజీ ఆప్కారీ సిఐ) గత కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. ఆదివారం బి.యన్.రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సంతాప సభలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు లు పాల్గొని శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ నాచిన్ననాటి మిత్రుడు మందడి శేఖర్ రెడ్డిని కోల్పోవడం అత్యంత తీవ్ర బాధాకరంగా ఉందని అన్నారు. అతని ఆత్మకు భగవంతుడు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు,ఉప్పల్ రెడ్డి, చికిలం మెట్ల అశోక్, పొన్నం లక్ష్మయ్య, మందడి జనార్ధన్ రెడ్డి, శీల రాజయ్య , వేలుపల్లి శంకరయ్య, ఏనుగు కృష్ణారెడ్డి, కర్నాటి రాం నరసింహ, మేడిశెట్టి శ్రవణ్, వరకాంతం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం'

**తుర్కయంజాల్, విశాలాభారతి:** సూరజ్‌నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా తమ కమిటీ పనిచేస్తుందని నూతన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. తుర్కయంజాల్ సూరజ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం ఆదివారం జరిగింది. నూతన అధ్యక్షుడిగా చల్లా లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కమటం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా చెక్క ధన్‌రాజ్, యాట శంకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులు కొండూరి వెంకటేశ్, కర్నాటి రఘుమారెడ్డి, జొన్నాడ సుదర్శన్‌రెడ్డి, కాసాని తిరుపతయ్య గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ నియామకం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరజ్‌నగర్ కాలనీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌బీరెడ్డి, డి. పర్వతాలు, మల్లేశ్‌యాదవ్, నాచం రమేష్‌గుప్తా, వలిగె వెంకటేష్, రమావత్ లక్ష్మి నాయక్, రామానుజబాబు, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



## బ్రాహ్మణ సమాజం సంఘటితంగా ఉండాలె

- తెలుగు పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ.
- తెలంగాణలో సొసైటీ ఏర్పాటు...

**తార్నాక, విశాలభారతి:** బ్రాహ్మణ సమాజం సంఘటితంగా ఉంటూ అభివృద్ధి చెందాలని తెలుగు పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ ఆకాంక్షించింది. ఈ మేరకు ఆదివారం సికింద్రాబాద్ లాలాపేటలోని తెలుగు తెలంగాణ పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ చల్ల ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో తెలంగాణ పురోహిత నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్, తెలుగు పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు ఎండి రామకృష్ణ, ఉపాధ్యక్షులు దేవులపల్లి కామేశ్వర శర్మ, సుధాకర్ చక్రవర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగు తెలంగాణ పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుగా చల్ల పిఎస్ ఆంజనేయ శర్మ, ఉపాధ్యక్షులు పారువెల్ల ఫణి కృష్ణ శర్మ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రాహ్మణులకు ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వృద్ధ బ్రాహ్మణులకు నెలకు 2000 రూపాయల పెన్షన్ తో పాటు, బ్రాహ్మణుల పిల్లలు విద్యలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రైస్ మనీ అందజేస్తామన్నారు. అంతేకాకుండా బ్రాహ్మణుల కుమార్తెల వివాహం కోసం ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు సొంత ఇంటి కల, తీర్థయాత్రలు కల్పిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కూడా తెలంగాణలో బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మరింత అభివృద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. బిజెపి సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బ్రాహ్మణులకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. బ్రాహ్మణులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తాళ్లపల్లి రవికుమార్ శాస్త్రి, చల్ల లక్ష్మి, హరి నారాయణ, కావ్య, తంగిరాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## స్వార్థం లేని సమాజం ఏర్పడాలి


- గీత ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బడే సాబ్..
- భగవద్గీత పఠన పోటీలు

**ముషీరాబాద్,విశాల భారతి:** స్వార్థం లేని సమాజం ఏర్పడాలంటే భగవద్గీత పఠనం అత్యవసరమని గీత ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బడేసాబ్ అన్నారు.గీత ఫౌండేషన్, లక్ష్యసాధన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నల్లకుంటలోని శ్రీ శ్రీ శృంగేరి శంకర్ మఠ్ లో గురు పౌర్ణమిని పురస్కరించుకొని భగవద్గీత పఠన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు రెండు స్థాయిలలో విద్యార్థులకు భగవద్గీత పఠన పోటీలు నిర్వహించగా సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని శ్లోక పఠన ప్రతిభను ప్రదర్శించారు. శృంగేరి శంకర్ మఠ్ జనరల్ మేనేజర్ కృష్ణారావు మాట్లాడుతూ భగవద్గీతలో ఉన్నవన్నీ సమాజంలో ఉన్నాయని భగవద్గీతను చదివితే సమాజం సులభంగా బోధపడుతుందని తెలియజేశారు. ప్రముఖ కవి విమర్శకుడు గంట మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు గీత మనోధైర్యాన్నిస్తుందని సమస్య పరిష్కారానికి మార్గం చూపుతూందని తెలిపారు. భగవద్గీతను జీవన గీతగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా భగవద్గీత పఠన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ తో పాటు పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరరావు, రాజగోపాల్, సంధ్య, జ్ఞాన ప్రసన్న శర్మ, గంగు భరత్ కుమార్ శర్మ, ప్రజ్ఞరాజు, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ కె లక్ష్మణ్



**సికింద్రాబాద్,విశాల భారతి:** లష్కర్ బోనాల సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం సందడిగా మారింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే తరలివస్తున్న భక్తులతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మక వాతావరణం నెలకొంది. బోనాలు పండుగ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అమ్మవారిని దర్శించుకున్నారు. వారితోపాటు బీజేవైఎం మాజీ రాష్ట్ర అధ్యక్షులు గుండగొని భరత్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు దయానంద్, సలాంద్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.



## 'పేదలకు అందుబాటులో...

**తుర్కయంజాల్ విశాలభార:** పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన ఫంక్షన్‌హాల్ రూపకల్పన జరిగినట్లు తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్ తెలిపారు. ఇంజాపూర్ 24వ వార్డు పరిధి సాయి ప్రియ నగర్‌లో కేకేరెడ్డి కల్యాణ మండపాన్ని హరితాధన్‌రాజ్‌గౌడ్ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు తమ శుభాకార్యాలు జరుపుకొనేలా కల్యాణ మండపం నిర్మించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.పీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు బొక్క రవీందర్‌రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, నారని కవితాశేఖర్‌గౌడ్, నిర్వాహకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** కేసీఆర్ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు అందేలా ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని దండుమైలారం మాజీ సర్పంచ్ చీమల జగన్నాథం సూచించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు తుర్కయంజాల్ 10వ వార్డులో నల్లవెల్లి కార్తీక్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీమల జగన్నాథం మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త తమవంతు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చొరవ వల్లే తుర్కయంజాల్ అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దేవదాసు రవి, కాకిలింగం, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, కొమ్మని దయానంద్, చెవుల నరేందర్, తావుల జగన్, ధర్మ కన్నా, బబ్లు, శ్రవణ్, చెవుల వినోద్, శివగణేష్, నాని, శివకుమార్, వేణు, లడ్డు, బలరాం, సాయి, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వైష్ణవి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా ఆరుట్ల కరుణాకరా చార్యులు, ఉపాధ్యక్షుడిగా మారిగంటి అరుణ్ స్వామి**



**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఆర్.టి.సి కాలనీలో శ్రీ వైష్ణవి సేవా సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో వైష్ణవి సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా ఆరుట్ల కరుణాకరా చార్యులు, ఉపాధ్యక్షుడిగా మారిగంటి అరుణ్ స్వామి, ప్రధాన కార్యదర్శులు ఆరుట్ల గోపి, శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు గిరిమోటపల్లి శేశం సందీప్, కోశాధికారి బి. వేణుగోపాలా చార్యులు, సహాయ కోశాధికారి కారి దారూరి శేషాచార్యలు, గౌరవ సలహాదారులు నరసింహచార్యులు, వేదాంతం అపాలచార్యులు, గోపినాదాచార్యులు, శేషాచార్యులు, కార్యవర్గ సభ్యులు జీయర్ రఘునాథచార్యులు, జీడి కంటి సంతోష్, మరిగంటి వెంకట సంపత్, ఎస్ యాతిరాజ్, పక్లపల్లి మధుకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు మీడియా సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తమ ఎన్నికలకు సహకరించిన శ్రీ వైష్ణవి సేవ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని, సభ్యులకు ఏలాంటి సమయంలోనైన అందుబాటులో ఉంటు తమ సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.

## ప్రజలకు రాజ్యాంగం గురించి తెలవాలి

**బీసీ కులా సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి.**



**హైదరాబాద్,విశాల భారతి:** భారత రాజ్యాంగాన్ని ప్రజలందరూ తెలుసుకోవాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు.దేశం దేశ ప్రజల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని,అప్పుడే మనకు కల్పించిన హక్కులు తెలుస్తాయని చెప్పారు. ఈ మేరకు ఆదివారం తిరుమలగిరిలోని లోతుకుంట అంబేద్కర్ చౌరస్తా లో జ్ఞానమాల పేరున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి ప్రజలందరికీ తెలియజేసే 18వ మీటింగ్ సభాధ్యక్షులు శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుందారం గణేష్‌చారి హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల గురించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి ప్రజలందరూ తెలియజేయడానికి సమావేశాలు నిర్వహించడం సంతోషదాయకంగా ఉందన్నారు. 75 సంవత్సరాల భారత వనిలో ఇప్పుడిప్పుడే అంబేద్కర్ కన్న కలలు ప్రభుత్వాలు నిజం చేస్తున్నాయని చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీల కోసం అంబేద్కర్ చూపించిన మార్గాలు అనుసరిస్తూ ప్రజలందరు ముందుకెళ్లాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురివతుంది.కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల తో సతమతమవుతున్నాయి. ఇదే సందర్భంలో ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలు మాత్రం సరైన నాణ్యత ప్రమాణాలు లేకున్నా ఇష్టాను రీతిలో ఫీజులకు వసూళ్లకు పాల్పడుతున్నాయి. ఫీజులను అరికట్టడంలో ప్రభుత్వం చోద్యం చేస్తుంది. ప్రైవేటు పాఠశాలలో నర్సరీ కి నాలుబై వేల నుండి రెండు లక్షల వరకు డబ్బులు దండుకునే పరిస్థితి దాపురించింది దీన్ని అరికట్టడానికి ఫీజులు నియంత్రణ చట్టం తేవాలని విద్యార్థి సంఘాలు చెప్పిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఫీజులు నియంత్రణ చేయడం లేదంటేనే ప్రైవేటు కార్పొరేట్ వర్గాలకు ప్రభుత్వం కొమ్ముకాయడమే ఈ సంవత్సరం పాఠశాలల పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ లో. దేశంలో మన రాష్ట్రం 31 స్థానంలో ఉంది. విద్యా నాణ్యత ప్రమాణలలో కూడా వెనుకబడింది విద్యారంగానికి ప్రభుత్వం కేటాయించే నిధులు ఆరా కోరగా ఉన్నాయి. కేటాయించిన నిధులను కూడా పూర్తిగా ఖర్చుపెట్టిన పరిస్థితి లేదు.ప్రాధమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు సమస్యలతో స్వాగతం చెబుతున్నాయి.



# సమస్యలలో కేజీ టు పీజీ విద్య

**ప్రాథమిక విద్య**

మన రాష్ట్రంలో 26065 ప్రభుత్వ పాఠశాలలో సుమారు గా 26 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.మిగితా 40 లక్షల విద్యార్థులందరూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారు.ఐతే కేసీఆర్ ప్రభుత్వ మొదటి దాఫా పరిపాలనలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నారని కారణం చూపి నాలుగు వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు. దీనితో పేద వర్గాలకు ప్రాథమిక విద్య భారమైంది.. మరిన్ని పాఠశాలలను మూసివేయాలని ధోరణి ప్రభుత్వంలో కనబడుతుంది. మొత్తం ఎనిమిది ఏళ్ల పాలనలో పాఠశాల విద్య కు కేటాయించింది ప్రభుత్వం ఆరకోర నిధులే, కేటాయించినటువంటి నిధులు కూడా పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదు. అందుకే పాఠశాలలో శిథిలావస్థకు చేరాయి చాలా ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేవు విద్యార్థులు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్,టాయిలెట్స్, మంచినీటి వసతులు లేవు. ఈ విద్యా సంవత్సరం స్వచ్ఛ కార్మికులు లేకపోవడంతో కొన్ని పాఠశాల ల్లో విద్యార్థులే తరగతి గదులను ఉడిసే పరిస్థితి నెలకొన్నది. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు పూర్తయిన యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పూర్తిగా విద్యార్థులకు అందలేదు.మన ఊరు మనబడి పథకం కింద ప్రభుత్వం ఏడు వేల కోట్లు కేటాయించింది. దీనితో పాఠశాలల రూపురేఖలు మారుతాయని అనుకుంటే దాని నిధుల విడుదలలో జాప్యం కనబడుతుంది. దీనివలన విద్యా సంవత్సరం ప్రారంభమైన సగం పనులే జరిగాయి. రాష్ట్రంలో సుమారుగా 26 వేల పైగా టీచర్ ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. వీటికి తక్షణమే నోటిఫికేషను విడుదల చేసి భర్తీ చేయాలి. భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా దీంతో విద్యార్థులకు సరైన టీచర్ లేక ఒక టీచర్ రెండు సబ్జెక్టులు బోధించే పరిస్థితి కూడా పాఠశాలలో దీంతోపాటు పాఠశాలల పర్యవేక్షణ చేసే ఎంఈఓ, డీఈఓ లే కరువైనారు.

**ఇంటర్మీడియట్ విద్య**

ఇంటర్మీడియట్ విద్యా పూర్తిగా ప్రైవేటు కార్పొరేట్ సంస్థలలో బందీ అయింది. ఉద్యమ కాలంలో శ్రీ చైతన్య నారాయణ లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలు తెలంగాణలో ఉండవని మాట్లాడిన పాలకులు నేడు వాటిని అన్ని జిల్లాల్లో విస్తరించడానికి అనుమతి ఇస్తున్నారు. రకరకాల పేర్ల మీద లక్షల రూపాయలు వసూళ్లకు పాల్పడుతు, కనీస ప్రమాణాలు లేకుండా అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభం కాముందుకే అడ్మిషన్లు చేస్తున్నా అధికారుల చర్యలులేవు.రాష్ట్రంలో 9.5లక్షల విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఇందులో 1.8లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నారు వీరికి నేటికీ పాఠ్య పుస్తకాలు అందలేదు. లెక్చరర్ల కొరత తీవ్రంగా ఉంది. జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ నేటికి అమలు కాలేదు. సొంత భవనాలు లేకపోవడంతో చాలా జిల్లాలలో షిఫ్ట్ వైస్ గా కాలేజీ నడిచే పరిస్థితి ఉంది. ప్రభుత్వం గొప్పగా చెపుతున్న గురుకులాలుకు స్వంత భవనాలు లేవు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎండకు ఎండి,వానకు తడిసి చలికి వణికే పరిస్థితి ఉంది. పౌష్టికాహారం విద్యార్థులకు అందడం లేదు.

**ఉన్నత విద్య**

ఉన్నత విద్యా కు కేంద్రాలైన విశ్వవిద్యాలయాలు నేడు సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. అన్ని విశ్వవిద్యాలయాల్లో సుమారుగా రెండు వేల పైన ప్రొఫెసర్ ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలు భర్తీ చేయకపోవడం తో డిపార్ట్మెంట్స్ మూతపడే పరిస్థితి దాపురించింది. కొన్ని డిపార్ట్మెంట్స్ కాంట్రాక్ట్ పార్ట్ టైం టీచర్లతో నడుస్తున్నాయి. పీజీ సెంటర్స్, డిగ్రీ కళాశాలలో కూడా ఆధ్యాపల కొరత తీవ్రంగా ఉంది మొత్తం కళాశాలలో ఒకరిద్దరు పూర్తి కాలం అధ్యాపకులు ఉన్నారు మిగతా అంతా కాంట్రాక్ట్, గెస్ట్ ఫ్యాకల్టీ తో కళాశాలలో నడుస్తున్నాయి. ప్రభుత్వం ఉన్నత విద్యకు ప్రభుత్వం కేటాయించే నిధులు కేవలం టీచర్లకు జీతాలు ఇవ్వడానికి సరిపోతుంది. ప్రభుత్వం సరిపడ నిధులు ఇవ్వకపోవడంతో వివిధ కోర్స్ ఫీజులు భారీగా పెంచారు దీనితో పేద సామాన్య విద్యార్థులు చదువుకోవడం గగనం అవుతుంది. గత నాలుగు సంవత్సరాల నుంచి 5,117 కోట్ల రూ "పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు పూర్తిగా విడుదల చేయకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రొఫెషనల్ విద్యార్థులు కోర్సు పూర్తయిన తర్వాత వివిధ ఉద్యోగ అవకాశాలు వచ్చిన బకాయిలు విడుదల రాకపోవడం తో డబ్బులు కట్టలేక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. పై చదువులు చదువుకోడానికి కూడా ఇది ఆటంకంగా మారింది. అదేవిధంగా విశ్వవిద్యాలయాలు చదువుతున్న విద్యార్థులకు నేడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెజార్టీలు పెంచలేదు. రీసెర్చ్ చేసే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఫెలోషిప్ సహకారం లేదు. ఘనమైన చరిత్ర కలిగిన ఉస్మానియా, కాకతీయ లాంటి విశ్వవిద్యాలయాలు నేడు సమస్యలతో బోసిపోతున్నాయి. తెలంగాణలో అట్టడుగు పేద వర్గాలకు ప్రభుత్వ విద్య దూరం అవుతుంది. ప్రైవేట్ కార్పొరేట్ వర్గాలు విద్య విద్య పేరు మీద దోచుకుంటున్నాయి. వీటికి వ్యతిరేకంగా ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకై ఈనెల 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్ ను జయప్రదం చేద్దాం

**అర్.ఎల్.మూర్తి**
**ఎస్.ఎఫ్. ఐ రాష్ట్ర అధ్యక్షులు**
**ఓయూ రీసెర్చ్ స్కాలర్**
**8257672658**



## ఉద్యమ నేతకు కన్నీటి నివాళులర్పించిన మంత్రి జగదీశ్ రెడ్డి

- **రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ కన్నుమూసిన కృష్ణారెడ్డి**
- **కంటతడి పెట్టిన మంత్రి**
- **కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపిన మంత్రి**



**సూర్యాపేటవిశాలభారతి:** సహచర ఉద్యమకారుడు ఆత్మకూరు ఎస్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత పగడాల కృష్ణారెడ్డి అకాల మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటని సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం యాక్సిడెంట్ కు గురై తీవ్రంగా గాయపడిన కృష్ణారెడ్డిని బ్రతికించడానికి మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన ప్రయత్నం వృధా అయ్యింది. తలకు బలమైన గాయం కావడంతో చికిత్స పొందుతూ కృష్ణారెడ్డి కన్నుమూశారు. కృష్ణారెడ్డి మరణాన్ని జీర్ణించుకోలేని మంత్రి కంటతడి పెట్టారు. యాక్సిడెంట్ అయిన విషయం తెలుసుకున్న మంత్రి ,కృష్ణారెడ్డిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. కృష్ణారెడ్డి హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మరణించారు. తెలంగాణ ఉద్యమంలో తన వెంట నడిచిన కృష్ణారెడ్డి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సహచర శాసన సభ్యులు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, నల్గొండ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్, పల్లె రవికుమార్ గౌడ్, గోపగాని వెంకటనారాయణ గౌడ్ టిఆర్ఎస్ నేతలతో కలిసి కృష్ణారెడ్డి పార్థీవ దేహానికి కన్నీటి నివాళులర్పించారు. కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి వారికి ప్రగాఢ సంతాపం తెలపడం తో పాటు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.




## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఎం. హన్మేష్ బిఓసి రాష్ట్ర అధ్యక్షులు**

**సూర్యాపేటవిశాలభారతి:** తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం హెచ్ 74 (ఐఎఫ్టియు అనుబంధం) సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ విక్రమ్ భవన్ లో నిర్వహించారు. ఈ సంధర్బంగా బిఓసి రాష్ట్ర అధ్యక్షులు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.హన్మేష్ ముఖ్య వక్త గా పాల్గొని మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇరవై లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ గాలికి వదిలేశారన్నారు. ఇరవై లక్షల్లో పన్నెండు లక్షల మందికే సంక్షేమ కార్డులు ఉన్నాయని,మిగతా ఎనిమిది లక్షల మందికి ఏ అవకాశం లేకుండ చేశారన్నారు. అరవై సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క భవన కార్మికుడికి ఆరు వేల రూపాయల కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నమన్నారు.పెళ్లి కానుక, ప్రసూతి సహాయాన్ని ముప్పై వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.

ఆగస్టు 4న హైదరాబాద్ లో నిర్వహించే కార్మిక గర్జన కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తీర్మానించారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా వెర్పుల కర్ణాకర్ తో పాటు సుధాకర్,రమేష్, జీవన్, సాయి, అంజయ్య, శ్రీనులను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, వాజిద్,బిఓసి నాయకులు రమేష్,శ్రీను,సతీష్,హుస్సేన్,వెంకటేశ్వర్లు,రాజు, లింగయ్య పాల్గొన్నారు.



## గరిడేపల్లి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గరిడేపల్లి,విశాలభారతి:** గరిడేపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986 నుండి 1991 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మొదట జ్యోతి ప్రజ్వలన, తర్వాత పూర్వ విద్యార్థులందరూ మంచి చెడు కార్యక్రమాల గురించి పరిచయ వేదిక, గురువులకు సన్మాన కార్యక్రమం, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1986 నుండి 1991 వరకు చదువుకున్న బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఎన్ టిఏ ర్యాంక్ సాధించిన సాత్విక్

**ఆల్ ఇండియా 23 వ ర్యాంక్ సాధించిన విద్యార్థి**



**పాలకుర్తివిశాలభారతి:** పాలకుర్తి మండల కేంద్రంలో సుధా టెక్నో స్కూల్ లో గతంలో నవోదయ సీట్ సాధించిన విద్యార్థి లక్ష్మినారాయణ పురం గ్రామవాసి పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో హోమ్ గార్డ్ గ పని చేస్తున్న బండి పెల్లి.మారయ్య కుమారుడు సాత్విక్, 2023 లో కేంద్ర ప్రభుత్వ ఆదినంలో నడిచే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన 9 వ తరగతి ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో ఆల్ ఇండియా 23 వ ర్యాంక్ సాధించినట్టు తెలిపారు, దీని ద్వారా దేశంలోనే అత్యుత్తమ స్కూల్ లో కేంద్ర ప్రభుత్వం పూర్తి భారం తో పై తరగతులు చదువుకోడానికి అవకాశం కలుగుతుంది. ఈ సందర్భంగా సుధా టెక్నో స్కూల్ డైరెక్టర్ రాపాక విజయ్, గ్రామస్తులు పలువురు సాత్విక్ ని అభినందించారు.

## పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

- **పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ అధ్యక్షులు**
- **పెండెం పాండు**

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు సూర్యాపేట పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం పాండు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలతో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2023 మార్చిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు,నగదు బహుమతులతో పాటు వివిధ రంగాలలో ప్రముఖులైన పద్మశాలి బంధువులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ నందు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు, సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతిభా పురస్కారాల కొరకు 2023 మార్చిలో ఉత్తీర్ణులైన పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈనెల 27వ తారీకు లోపు కుల ధ్రువీకరణ మెమోతో కూడిన దరఖాస్తులను పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ పి ఎస్ ఆర్ సెంటర్ సూర్యాపేట నందు అందజేయాలని తెలిపారు. వివరములకు సెల్ నెంబర్స్ 8095707552 9393 510919 లను సంప్రదించాలని తెలిపారు.



## విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్**

**మహబూబాబాద్విశాల భారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ మాట్లాడుతూ..కెసిఆర్ పాలనలో ప్రభుత్వ విద్యాసంస్థల పరిస్థితి అధ్వానంగా ఉందని మండిపడ్డారు. అందుకు నిరసిస్తూ ఈ నెల 12న జరిగే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే బందును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, సాయి జిల్లా సహాయ కార్యదర్శి వీరబాబు నాయకులు గంధసిరి జ్యోతిబసు, సూర్య ప్రకాష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుని మృతి

**మరోకరికి గాయలు**



**గరిడేపల్లి విశాలభారతి:** లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగుడెం గ్రామ శివారులో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన పొలగాని సాయి(24) హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనివాస బైక్ కన్సల్టెన్సీ సర్వీసెస్ లో పని చేస్తుంటాడు. ఆదివారం మృతుడు సాయి తన వ్యక్తి గత పనులపై తన స్నేహితుడు పీసం శంకర్ తో కలిసి తన బైక్ పై కీతవారి గూడెం వైపు వెళ్తున్నారు. రాయినిగుడెం శివారులోనికి రాగానే బొగ్గు లోడ్ తో మణుగూరు వెళ్తున్న లారీ సాయి వెళ్తున్న మోటర్ సైకిల్ ను వెనుక నుండి ఢీ కొట్టాడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సాయి 2 సంవత్సరాల క్రితం రాయినిగుడెంకు చెందిన దివ్య అనే యువతిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు .అతనికి 8 నెలల బాబు ఉన్నాడు.బైక్ పై వెనుక కుర్చున్న శంకర్ కు స్వల్ప గాయలతో బయట పడ్డారు . పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య దివ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి గారు తెలిపారు.



# మంత్రుల సబ్ కమిటీ ప్రకటించిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలి

- ప్రకటించారు కానీ.. అమలు మార్చారు..
- బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి.

**ముషీరాబాద్,విశాల భారతి:** రాష్ట్ర క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్ మెస్ చార్జీలను 1500 నుంచి 2000 వరకు ప్రకటించిన మెనుని వెంటనే అమలు చేయాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా పెల్లి అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సబ్ కమిటీ మెస్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించారే.. తప్ప అమలు మార్చారని ఎద్దేవా చేశారు. ఆదివారం విద్యానగర్లోని తన కార్యాలయంలో విద్యార్థులతో సమావేశమైన అంజి రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిన అనంతరం మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల 5000 వేల కోట్లని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకపోతే ఎలా అని ప్రశ్నించారు.బీసీ విద్యార్థుల విద్య పట్ల నిర్లక్ష్యం తగదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ ను5500 నుండి 20 వేలకు పెంచాలని కోరారు.
బీసీ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, నరేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# తెలుగు సాహిత్యానికి ఇంతియానం పుస్తకం చక్కని చేర్పు

రచయిత ఆదినారాయణ

**నాంపల్లి విశాలభారతి:**
45 మంది తెలుగు మహిళల యాత్రా కథనాలతో అన్వీక్షికి పబ్లికేషన్స్ వెలువరించిన ఇంతియానం పుస్తకావిష్కరణ ఆదివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా
ప్రముఖ యాత్రా రచయిత ఆదినారాయణ మాచవరపు తో పాటు రచయిత్రులు, సామాజిక ఉద్యమకారులు పింగళి చైతన్య, సూరేపల్లి సుజాత ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. సభాధ్యక్షత మాధవ్ ముదుంబై వహించగా పుస్తక సంపాదకురాలు స్వర్ణ కిలారి తమ స్పందనను తెలియజేశారు. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణకు చెందిన అనేకమంది రచయితలు, రచయిత్రులు, సామాజిక ఉద్యమకారులు, సాహిత్య అభిమానుల మధ్య ఈ ఆవిష్కరణ సభ ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది.
ఆదినారాయణ మాచవరపు మాట్లాడుతూ ఇది చక్కటి ప్రయత్నం అని,యాత్రలు చేసే మహిళలు తప్పక తమ అనుభవాలను అక్షరీకరించాలనే సూచన చేశారు. ఈ పుస్తకానికి సంపాదకత్వం వహించిన స్వర్ణ కిలారిని అభినందించారు.
ప్రయాణాలు చేసినప్పుడు మహిళల దృష్టికోణం వేరుగా ఉంటుందని, తెలుగులో యాత్రా సాహిత్యమే తక్కువ అని, అందులో స్త్రీల యాత్రా కథనాలు మరింత తక్కువని అందుకే తెలుగు సాహిత్యానికి ఈ ఇంతియానం పుస్తకం ఒక చక్కని చేర్పు అని వక్తలందరూ అభిప్రాయపడ్డారు.
పుస్తక సంపాదకురాలు స్వర్ణ కిలారి మాట్లాడుతూ కొన్ని నెలల క్రిత్యం శివ్యానాథ్ రాసిన ద షూటింగ్ స్టార్ అనే పుస్తకం చదివానని. 23 ఏళ్ల వయసు లోనే ఉద్యోగానికి రాజీనామా చేసి, ఇల్లు అమ్మేసి సంచార జీవితం గడుపుతూ ప్రపంచాన్ని చుట్టేస్తున్న శివ్యానాథ్ అనుభవాలు చదివాక తెలుగులో యాత్రా కథనాలు రాసిన మహిళళ అనుభవాలన్నీ ఒక సంకలనంగా తేవాలనే అలోచన వచ్చినట్టు తెలిపారు. ఈ సంకలనానికి అడగగానే తమ రచనలు అందించిన రచయిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు

అభిమాని మల్లేష్ ఆధ్వర్యంలో వేడుకలు

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సీతక్క అభిమాని కొమ్మనపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అదక్షులు చికలమెట్ల సైదులు చిట్యాల మండల యుత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పనుగుల్ల శివ కుమార్ జోగు చంద్రమౌళి చికలమెట్ల పెద్దులు కంపే వెంకన్న దొడ్డి ముత్తయ్య నకిరేకంటి నరేష్ ప్రవీణ్ చందు కృష్ణ నాగరాజు శ్రీరాములు జనపాల వినయ్ శివ పాల్గొన్నారు.





# పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**నూతనకల్ విశాల భారతి:** మండల కేంద్రంలో ని ఎం పి డి ఓ ఆఫీస్ ముందు గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు మల్లెపాక వెంకటేష్ అధ్యక్షతన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు బుడిగె మల్లేష్ యాదవ్ , దాసరి శ్రీను మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది ప్రధాన డిమాండ్స్ అయినటువంటి గ్రామ పంచాయితీ సిబ్బందినందరిని పర్మినెంట్ చేయాలన్నారు. జి.ఓ. నెం. 60 ప్రకారం స్వీపర్లకు రూ. 15,500/పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు డ్రైవర్లు కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ. 19,500/లు నిర్ణయించాలని,ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలి . పి.ఎఫ్. ఇఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి ఆదివారాలు, పండుగ సెలవులు, జాతీయ అర్జిత సెలవుదినాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బంది యొక్క డిమండ్లు నెరవేరే వరకు గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్నటువంటి సమ్మెకు బిఎస్పిపార్టీ, అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఎస్పి పార్టీ కార్యకర్తలు నాయకులు పంచాయతీ సిబ్బందికి అండగా నిలబడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కమటం శోభాబాయి , నియోజవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు , నియోజకవర్గ కార్యదర్శి కొమ్ము శ్రీకాంత్ , నియోజకవర్గ సీనియర్ నాయకులు దాసరి శ్రావణ్ కుమార్ , ఎర్ర యాకుబ్ , కొండగడుపుల నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# వానాలకోసం వరద పాయసం

**మోతెవిశాలభారతి:** ఆదివారం మోతె మండల కేంద్రంలో మహిళలు వరద పాయసం పోయడం జరిగింది. వర్షాలు కురవకపోవడంతో వానలు కురువాలని వరుణ దేవుడికి పూజలు చేశారు. జల బిందెలతో గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకొని పాల కాయలు కొట్టి వానాల కోసం ఘనంగా పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో బొక్క కళమ్మ పద్మ దగ్గుల మల్లీశ్వరి సామ పద్మ అన్నమ్మ సురకంటి సత్యవతి గడ్డం అంకమ్మ కట్ల సునీత రజిత లింగమ్మ మంగమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కాళికామాత బోనాల పండుగలో పాల్గొన్న ప్రియదర్శిని మేడి

**నకిరేకల్, విశాలభారతి:** నకిరేకల్ పట్టణ కేంద్రంలో శ్రీ స్వయంభూ కాళీకా మాత ఆలయలో శ్రీ కాళీకా మాత బోనాల సందర్భంగా అమ్మవారిని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.శ్రీ స్వయం భూ కాళీకామాత అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.నియోజకవర్గ ప్రజలందరిపైనా అమ్మదీవెనలు ఉండాలని, ఆకాంక్షించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ కోశాధికారి దేశాపాక రాజ్ కుమార్ ఆలయ కమిటీ పొరెండ్ల శివ,వేమవరపు ప్రవీణ్ (బిల్డర్),కానుగు బాలు (పెద్ద గౌడ్ ఇనుపాముల),రాజు, జ్యోతి బస్,కప్పల సాయినాథ్, నగేష్,ముద్దం విజయ్, దిలీప్, చరణ్,మధు, రాజ్, బిఎస్పి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సేఫ్టీ మోకులు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి

**మహబూబాబాద్ విశాలభారతి:**
ఆదివారం గీత కార్మికులకు సేఫ్టీ మోకులు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని గీత వృత్తిదారులకు బీసీలకు ఇచ్చిన లక్ష రూపాయల ఆర్థిక రుణాలు మాదిరిగా గీత వృత్తిదారుల కుటుంబాలకు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గీత కార్మికుల అభివృద్ధి కొరకు సంవత్సరానికి 1000 కోట్లు కేటాయించాలని అన్నారు. గీత వృత్తి అధిక ఆధునికరణ చేయాలని కోరారు.





# బొల్లారం సిఐని సన్మానించిన కౌన్సిలర్ చంద్రారెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీవిశాలభారతి:** బొల్లారం పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ నయీముద్దీన్ ను బొల్లారం కౌన్సిలర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వి. చంద్రారెడ్డి ఆదివారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, బి.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు వి. వర ప్రసాద్ రెడ్డి, , స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, సంపత్ రెడ్డి, రాజగోపాల్, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరులకు బీసీ లోన్ అందజేయాలి

తెలంగాణ కుమ్మర్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ జిల్లా ఇన్చార్జి ఏనుగుతల యాదగిరి

**జనగామ విశాలభారతి:** జనగామ జిల్లా నర్మెట్ట మండలం మచ్చుపాడు గ్రామంలో కుమ్మర సంఘ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కుమ్మర్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ జిల్లా ఇన్చార్జి ఏనుగుతల యాదగిరి హాజరై మాట్లాడుతూ" గ్రామీణ ప్రాంతాలలో కుమ్మరి కులస్తులు బలోపేతం కావాలంటే ఇంటింటికి క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు కేటాయించే లక్ష రూపాయలు కుమ్మరి నిరుపేద కుటుంబాలకు అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు, అనంతరం మచ్చ పాడు గ్రామ శాఖ కమిటీ ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాయరపు కొమురయ్య అధ్యక్షులు రాయరపు సత్యనారాయణ ఉపాధ్యక్షులు రాయరపు రమేష్ ప్రధాన కార్యదర్శి రాయరపు బాలరాజ్ కోశాధికారి రాయరపు వెంకటయ్య కార్యవర్గ సభ్యులు కాయలకు బాలకృష్ణ అంజయ్య రాయరపు యాదయ్య వెంకటయ్య రాజు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 'అట్టహాసంగా మహంకాళి బోనాలు'

**తుర్కయంజాల్ విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లిలో మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు దరువుల చప్పుళ్ల మధ్య అట్టహాసంగా అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారు. ప్రజలంతా పాడిపంటలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ కొండ్రు స్వప్న శ్రీనివాస్, పెద్దకుర్మ భాషయ్య, టెంపుల్ చైర్మన్ బీరప్ప, గౌరిగె ఐలయ్య, కొండ్రు జంగయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాల కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- 12న విద్యాసంస్థల బంద్.
- వామపక్ష విద్యార్థి సంఘాలు

**ముషీరాబాద్, విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ జూలై 12 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చెయ్యాలని విద్యార్థి సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం బంద్ సంభందించిన పోస్టర్ ను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు అశోక్ రెడ్డి, గడ్డం శ్యామ్, నాగరాజు, అనిల్,నితీష్, లెనిన్, స్టాలిన్, గణేష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్న నేటికీ ప్రభుత్వ పాటశాలల్లో సరిపడ పుస్తకాలు పంపిణి చేయలేదన్నారు. మారో వైపు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పాఠాలు బోధించే టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టు ఖాళీగా ఉండటంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని అవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం ద్వారా పాఠశాలలు మెరుగు పడ్డాయని చెప్పుకున్నప్పటికి కనీస మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలను కృష్ణ నది అవతలికి తన్ని తరుముతామన్న కెసీఆర్ నేడు రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తున్నాడని విమర్శించారు.తక్షణమే ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని ఆరికట్టాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

బొల్లారం మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లగూరల జైపాల్ రెడ్డి



**బొల్లారం మున్సిపాలిటీవిశాలభారతి :** రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లగూరల జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారము నాడు బొల్లారంలోని ఆయన నివాసంలో విశాల భారతి ప్రతినిధితో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసుగు చెందారని, జరగబోయే ఎన్నికలలో ఆ పార్టీకి గుణపాఠం చెప్తారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆయన విమర్శించారు. తనను బొల్లారం కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించినందుకు పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాసగౌడ్ కు, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని జైపాల్ రెడ్డి అన్నారు.

# నాటి ఉద్యమకారుడు నేడు హైకోర్టు అడ్వకేట్



**మోతె విశాలభారతి:** నాటి ఉద్యమకారుడిగా నూకల మహేష్ రెడ్డి విద్యార్థి దశ నుండి విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు.ప్రత్యేక తెలంగాణ పోరాటంలో క్రియాశీల పాత్ర పోషించాడు.తెలంగాణ విద్యార్థి వేదికకు రాష్ట్ర అధ్యక్షుడుగా పని చేయడంతో పాటు తెలంగాణ పోరాటంలో 15కు పైగా కేసులు జైలు జీవితాన్ని సహితం గడిపి తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత ముఖ్య పాత్ర పోషించాడు. మోతె మండలం పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన నూకల మహేష్ రెడ్డి నేడు తెలంగాన బార్ కౌన్సిల్ నుండి హైకోర్టు అడ్వకేట్ గా సర్టిఫికెట్ తీసుకున్నాడు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు విద్యార్థుల కోసం,తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసానని,ఇక నుండి న్యాయాన్ని గెలిపించడం కోసం సామాన్యుల బడుగు బలహీన కొరకు న్యాయ పోరాటం కొనసాగిస్తానని తెలియజేశారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా అమీన్ పూర్ మున్సిపాలిటీ





**పటాన్ చెరు-విశాలభారతి :**
అమీన్ పూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సేంతన్ గ్రీన్ పార్క్ హోమ్స్, ప్రణీత్ ప్రణవ్ పనోరమా కాలనీలలో స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమావేశమై వారి ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు, హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. అనంతరం భవాని నగర్, ఐటిడబ్ల్యూ సిగ్నోడ్ కాలనీ, భవానిపురం కాలనీల చౌరస్తాలో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. తదనంతరం టైలర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో

- తెలంగాణలో ప్రతిపక్షాలకు అవకాశం లేదు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ
- బీఆర్ఎస్ లో చేరిన టైలర్స్ కాలనీ వాసులు

కాలనీకి చెందిన యువకులు, మహిళలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన అమీన్ పూర్ మున్సిపాలిటీని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట వరకు 67 కోట్ల రూపాయలతో రహదారిని విస్తరించడంతో పాటు, కాలనీల మధ్య అంతర్గత రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు



అందుబాటులోకి తీసుకొని వచ్చామని తెలిపారు. అతి పిన్న వయసులో స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని బ్రిటిష్ వారిని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టమని అన్నారు. భవిష్యత్తు తరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు గల్లంతయ్యే పరిస్థితులు ఏర్పడబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కొల్లూరు మల్లేష్, యునూస్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కృష్ణ, నాయకులు బాలరాజ్, ఉపేందర్ రెడ్డి, దాసు, తలారి రాములు, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కాలనీ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. దోమల నివారణ కోసం మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు " ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాలు" కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ నివాసంలో మొక్కల కుండీలో నిలిచిన నీరును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో మురికి నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, ఇంటి నుంచి బయటకు వెళ్లే నీరు పూర్తి స్థాయిలో డ్రైనేజీలోకి లేదా ఇంకుడు గుంతలలోనికి వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటమొలజీ ఏఈ శంకర్, సూపర్వైజర్ ఏజాజ్, ఎంటమాలజీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నేడు పటాన్ చెరుకు మంత్రి హరీష్ రావు రాక

- పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 08:30 గంటలకు పటాన్ చెరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్క్ ప్రారంభోత్సవం, 08:45 నిమిషాలకు వార్డు కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన, 09:00 గంటలకు ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ నూతన భవనం ప్రారంభోత్సవం, 09:15 నిమిషాలకు డిసిసిబి బ్యాంకు నూతన భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.






## భూపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన శాసనమండలి మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, పాల్గొన్నారు.



## కాలనీల సమగ్ర అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :**
అమీన్ పూర్ మండల పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ నగర్ మెంబర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కిష్టారెడ్డిపేట గ్రామం నూతన కాలనీలతో దినదిన అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇప్పటికే దుర్గా నగర్ కాలనీలో ఏడు కోట్ల రూపాయల స్వంత నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని గుర్తు చేశారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని నిన్ను మనస్సుతో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు,






## జాతర ఉత్సవాల్లో పాల్గొన్న నీలం మధు

**సదాశివపేటలో మహంకాళీ, వీరన్న గూడెంలో ఎల్లమ్మ తల్లి జాతర**

**పటాన్ చెరువిశాలభారతి :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మున్సిపాలిటీ పరిధిలో మహంకాళి అమ్మవారి, గుమ్మడిదల మండలం వీరన్న గూడెంలో ఎల్లమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా జరిగింది. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన జాతరలలో నీలం మధు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సదాసివపేటలో జరిగిన కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ పులిమామిడి రాజుగారు, హనుమంతు, అనిల్, రమేష్, శివ, మహేష్, శ్రీనివాస్, గణేష్, జాతర నిర్వాహకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, వీరన్న గూడెంలో నిర్వహించిన జాతరలో ఉప సర్పంచ్ కుమార్, దేశబోయిన బిక్షపతి, వార్డు సభ్యులు గణేష్, ఈజాత్, యాదగిరి, రాజు, నాయకులు సురేష్, వీరేష్,అశోక్,సురేందర్,సుధాకర్, వీరేష్ ,కుమార్, బాలు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## పోచమ్మ తల్లికి నీలం మధు పూజలు



## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**పటాన్ చెరు,విశాలభారతి :**
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధురాజ్ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్ చెరువు మండలం ఇస్నాపూర్ పరిధిలోని ప్రముఖ్ నగర్ కాలనీలో పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం నిర్వహించారు. నీలం మధు ముదిరాజ్ బోనాల జాతరలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.
బోనాల మహోత్సవ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ను ఘనంగా సత్కరించారు. నియోజవర్గ ప్రజలపై అమ్మవారి కృప ఉండాలని పోచమ్మ తల్లిని కోరినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బోనాల జాతర, ఉత్సవాలకు ప్రార్ధనత ఇస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక



సర్పంచ్ గడ్డం బాలమని, ఎంపీటీసి గడ్డం శ్రీశైలం, రఘు, గాంగరపు సతీష్(గోపి), శ్రీనివాస్ గౌడ్, పాండు, దశరథ్, నవీన్, మని, రవి, రాజు, రవి, సాయి, గణేశ్, జాతర నిర్వాహకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి:** ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్ చెరు మండలం భానుర్ గ్రామంలో ఆదివారం లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొల్ల కురుమలకు చేతుల మీదుగా గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..20 మేకలు ఒక పోటేలుతో కూడిన యూనిట్ ధర ఒక లక్ష 75 వేల రూపాయలు కాగా సభ్యుడు 43,750 రూపాయలు చెల్లిస్తే, ప్రభుత్వం ఒక లక్ష 31 వేల 350 రూపాయలు సబ్సిడీ చెల్లిస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గొల్ల కురుమ సంఘం నాయకులు ఈశ్వరయ్య, శ్యాం సుందర్ రెడ్డి, కుల పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి

vishalabharathi
Telugu Daily

సోమవారం, 10 జూలై 2023 | హైదరాబాద్




# శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు**

**మోతెవిశాలభారతి:** కార్మికుల శ్రమ తగ్గ పలితం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మోతె మండల కేంద్రం లో వంట వార్పు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. గ్రామ పంచాయితీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి చాకిరీ చేయిస్తున్నారని మండి పడ్డారు పారిశుద్ధ్య కార్మికులు రోజు వారీగా చేస్తున్న పని లో తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేద న్నారు పారిశుద్ధ్య కార్మికుల శ్రమ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నారని తెలిపారు.ప్రాణాలకు తెగించి పని చేస్తున్న దళితులకు కనీసం ఇంటి జాగ కూడా ఇవ్వడం లేదని ప్రతి కార్మికుని కుటుంబానికి ఈ యఫ్ పి యఫ్ లు వర్తిప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో సి ఐ టి యు మండల కార్యదర్శి కాంపాటీ శ్రీను మండల అధ్యక్షులు చిట్యాల రవి చంద్ర, తుమ్మ కొమ్మ అక్కులు నాగరాజు తిరుపతయ్య కుర్ర ఎల్లయ్య ఉపేందర్ వెంకన్న నాగయ్య నాగమణి ఎల్లమ్మ సంతోష్ గురవయ్య శ్కైలాబ్ పూసపాటి నాగయ్య, చిలక వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు అండగా ఉంటాం

**ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్ రాజ్**

**శాలిగౌరారం విశాలభారతి:** తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ పుట్టినరోజును పురస్కరించుకుని మన పిల్లల బడి భవిష్యత్ కార్యక్రమాన్ని కార్యాచరణ చేసి మొదటి కార్యక్రమం శాలిగౌరారం మండల కేంద్రంలో KGBV స్కూల్ 230 మంది విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసి,ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. తదనంతరం ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 'బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం గడ్డపై తిరిగి బీఆర్ఎస్ జెండాను ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిట్టు జగదీశ్వర్ పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ 22వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశం గుండ్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిట్టు జగదీశ్వర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త పనిలో నిమగ్నం కావాలని సూచించారు. ప్రతి వార్డులో, ప్రతి కాలనీలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పరిశీలకులు, ఇబ్రహీంపట్నం బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉడుతల శంకరయ్యగౌడ్, చేతల దాస్, మాడుగుల శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్, గౌని రాజుగౌడ్, సైదులు గౌడ్, నర్సిరెడ్డి, పాండు, ఉదయ్, కానుగుల యాదగిరి, రాములు, ధనుంజయరెడ్డి, జనార్దన్‌రెడ్డి, భిక్షపతి, నాగేశ్‌గౌడ్, యాదయ్య, మధుసూదన్‌రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.



# మధు మరణం బాధాకరం

**అనంతగిరి విశాలభారతి:** జాతీయ కబడ్డీ క్రీడాకారిణి గాదే సంజన కు అండగా ఉంటాననీ బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ శశిధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన గాదె మధు కొద్ది రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందడంతో ఆదివారం మృతుని కుటుంబాన్ని ఆయన పరామర్శించి,వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాదె మధు మరణం బాధాకరమని ఆకస్మిక మరణం అతని కుటుంబానికి తీర్చలేని లోటని అన్నారు. మృతుని కుమార్తె సంజన జాతీయ కబడ్డీ క్రీడాకారిణిగా రాణించడంతో సంజన కి తమ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.నియోజక వర్గ ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. కబడ్డీ క్రీడా కారినిగ ప్రతిభను కనబర్చిన ఆమెకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తమ సహాయ సహకారాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రకటించారు.ఆయన వెంట అనంతగిరి జడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు భాష బోయిన భాస్కర్, చిలక రమేష్, మూసి శ్రీనివాస్, సారగాండ్ల సత్తయ్య, ముసి మట్టయ్య, టి రామయ్య, మల్లయ్య, వేముల పు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- గౌడ కులస్తులకు బైకులు, సేఫ్టీ మోకులు ఇవ్వాలని డిమాండ్
- మహా ధర్నాకు గౌడ కులస్తులు భారీగా తరలి రావాలి
- ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్



**తిరుమలయపాలెం- విశాలభారతి:** జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు బైకు, సేఫ్టీ మోకులు పలు డిమాండ్లతో కూడిన మహాధర్నాను గౌడన్నలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్,గాలి అంజయ్యగౌడ్ పిలుపునిచ్చారు.కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జూలై 10 సోమవారం జరగబోయె కలెక్టర్ రేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ అన్ని గ్రామాలలో ప్రచారం చేస్తూ ఆదివారం తిరుమలాయపాలెం మండలం, బచ్చోడు, సుబ్లేడు, జూపెడ, తిరుమలయపాలెం, పిండిప్రోలు, దమ్మాయిగూడెం, పాతర్లపాడు, బీరోలు గ్రామాలలో ప్రచారం చేస్తూ కాకరవాయి గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గీత కార్మికులందరికీ బైకులు, సేఫ్టీ మోకులు, బీసీల్లో లక్ష రూపాయలను అమలు చేయాలని అలాగే కొత్తగా వచ్చిన యువతరానికి సభ్యత్వం కార్డులు వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, గాలి అంజయ్య, మండల కార్యదర్శి కొత్త వెంకన్న గౌడ్, బోడపట్ల సతీష్, చవగాని ఉపేందర్, కొత్త సైదులు,సురిగి శ్రీకాంత్,మెంచు సత్యనారాయణ,సురిగి వెంకన్న, సురిగి సతీష్, కొత్త శ్రీను, సురిగి లింగయ్య, పుల్లెంల వెంకన్న,సోమయ్య కొత్త మల్లయ్య, బోడపట్ల నాగయ్య,కొత్త సైదులు (మంత్రి) సురిగి గణేష్, సురిగి వీరయ్య, లింగాల గణేష్,నక్క వెంకన్న, కొత్త శ్రీను,సురిగి కిట్టు,మొరిగాల చింటు, గునిగంటి నాగయ్య, గుండగా ని మధు, సురిగి లింగయ్య (చిన్న) గుండగాని వెంకటనారాయణ, సురిగి ఉపేందర్, అండెం ఎల్లయ్య, అండెం లింగయ్య, కొత్త సాయిలు, చవగాని కనకయ్య, తదితరులు పాల్గొన్నారు..



# ఇందుర్ లో ఘనంగా ఊర పండుగ

**ఆకర్షించిన పోతరాజుల విన్యాసాలు**

నిజామాబాద్ బ్యూరో విశాల భారతి: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఊర పండుగను సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డప్పు దరువుల మధ్య పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పునకాలు, పులోరియా.. పులోరియా అంటూ వేడుకోలుతో అమ్మవార్లను నగర వీధుల్లో ఊరేగించారు. శోభాయాత్రలో నగరం అంతా జన సంద్రంలా మారింది. ఉదయం తేలు మైసమ్మ గద్దె ఖిల్లా వద్ద సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలకు అమ్మవార్లను చేర్చారు. తేలు మైసమ్మ గద్దె వద్ద అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, టీ.ఎస్.బ్ల్యూ.సీ.డీ.సీ చైర్‌పర్సన్ ఆకుల లలిత, నగర మేయర్ నీతూ కిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల దేవతా మూర్తుల ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. భక్తులు అమ్మవార్లను, తొట్టెలను దర్శించుకొని కొబ్బరి కాయలు కొట్టి చల్లగా చూడాలని కోరుకున్నారు. శోభాయాత్ర తేలు మైసమ్మ గద్దె నుంచి గాజుల పేట్ చౌరస్తా మీదుగా పెద్ద బజార్ చౌరస్తా వద్ద రెండు బృందాలుగా విడిపోయి ఒక బృందం సారాలమ్మ, నల్ల పోచమ్మ, అడేల్లి పోచమ్మ, పెద్దమ్మతు రాట్నం దుబ్బ వైపు బయలుదేరింది. మరో బృందం సిర్ణపల్లిగడి పూలాంగ్ మీదుగా వినాయక్ నగర్ లోని ఐదు చేతుల పోచమ్మ, మత్తడి పోచమ్మ, మహాలక్ష్మమ్మ ఆలయాలకు వెళ్లింది. దేవత మూర్తులు వెళ్తుండగా చౌరస్తాలj వద్ద సరిని చల్లుతూ వెళ్లిన వారి వెంట భక్తులు ఎలాగైనా సరిని దక్కించుకోవాలని పోటీపడ్డారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పండగ సజావుగా సాగింది. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ కన్వీనర్ రామర్థి గంగాధర్, సర్వ సమాజ్ కమిటీ కోకన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్ మీడియా ఇన్ చార్జి పుప్పల రవి, వడ్రంగి రవీంద్ర చారి, సర్వసమాజ్ కమిటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** చందానగర్ డివిజన్ పరిధిలో డాల్ఫిన్ దుర్గా కౌంటీ అపార్ట్‌మెంట్ లో సిటిజెన్ హాస్పటల్ నల్లగండ్ల వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఎత్తు,బరువు,రక్తపోటు,షుగర్, పల్స్,కంటి,దంత,వినికిడి పరీక్షలతో పాటు ఈ.సీ.జీ పరీక్షలు నిర్వహించారు.డాక్టర్ రాహుల్ జనరల్ ఫి జిషియన్, డాక్టర్ అక్షయ,డెంటల్,సన్నీ ఆడియో మెట్రిక్, ఫిరోజ్ ఆప్త మాలజిస్ట్, తదితర వైద్య సేవలు అందించారు.వారు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల అనేక వ్యాధులకు గురవుతున్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కనుక కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు నిత్యవ్యాయామం, మెడిటేషన్,యోగ,ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్,పాలు, పాలఉత్పత్తులు,చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్,పొగాకు,పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే,అశ్రద్ధ చేయకుండా,వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు,సలహాలు,పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.మన తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సాయి కృష్ణ, కొండా శ్రీనివాస్, జిల్ మల్లేష్, కొవ్వూరి అశోక్ యాదవ్,అపార్ట్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హస్పటల్ ప్రతినిధి హరీష్ తదితరులు పాల్గొన్నారు.ఈ శిబిరంలో 170 మందికి వైద్యసేవలు అందించారు.

# చెరువు మట్టి అక్రమ తరలింపు అడ్డుకున్న గ్రామస్తులు





**మునగాల విశాలభారతి:** మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సిపిఎం పార్టీ నాయకుడు చేర్వుమట్టి డంపు చేసి హుజూర్నగర్ ఇటుక బట్టీలకి అమ్ముకుంటున్న తెలుసుకున్న గ్రామస్తులు ఆదివారం తరలిస్తున్న జెసిబి ట్రాక్టర్లను అడ్డుకున్నారు. కలకోవ గ్రామంలో చెరువు పక్కన ఉన్నటువంటి భూమిని సిపిఎం పార్టీ నాయకులు ఆక్రమించి దానిని సదును చేస్తున్నట్టుగా చెరువులో జెసిబి పెట్టి అక్రమంగా డంపు చేసి హుజూర్నగర్ ఇటుక బట్టీల వారితో కుమ్మక్కై 5000 ట్రిప్పుల మట్టిని 50 సెంట్లు భూమిలో డంపు చేసి ఒక ట్రిప్పుకు రూ 2000 అమ్ముకున్నారు. ఇది ఎలాంటి గ్రామ పంచాయతీ పర్మిషన్ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిమిషన్ లేకుండా జెసిపి యజమానికి నా సొంత చెరువు అని చెప్పినట్లు సమాచారం. దుర్మార్గపు పనులను వెంటనే అరికట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- జిట్ట నగేష్



**చిట్యాల, విశాలభారతి:** గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల దీక్షా శిబిరాన్ని ఆదివారం నాడు ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉండటం వలన ప్రభుత్వం వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పిఆర్సి లో నిర్వహించిన ప్రకారం మినిమం 19 వేల రూపాయలు నెల వేతనంగా చెల్లించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వం వారికి గతంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, లేనియెడల రాజకీయాలకి అతీతంగా వారి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వావిళ్ళ మహేష్, జిల్లా కమిటీ సభ్యురాలు మహంకాళి బాలమ్మ, నాయకులు సిరిపంగి యాదయ్య, మద్రి సులోచన, మారెమ్మ ,జనపాల నరసమ్మ, రత్నం కృష్ణమ్మ, రెడపాక నాగమణి, లక్ష్మయ్య యాదయ్య ,నరసింహ పాల్గొన్నారు.



# గ్రామాల్లో వనభోజనాల సందడి

**గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసిన మహిళలు**

**నిజామాబాద్ బ్యూరోవిశాలభారతి:** గ్రామాల్లో వన భోజనాల సందడి నెలకొంది. తొలి ఏకాదశి పూర్తయిన అనంతరం వారం రోజుల తర్వాత రూరల్ నియోజకవర్గం లోని ఏడు మండలాలకు చెందిన ప్రజలు వనభోజనాలకు వెళ్తారు. ఈ ఆచారం ప్రతి సంవత్సరం వస్తుంది. వనదేవతలకు గంగాజలంతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు ఆచరించి పాడి పంటలు సమృద్ధిగా పడతాయని వనదేవతలకు గ్రామ ప్రజలు ముక్కులు తీర్చుకుంటారు. ప్రతి సంవత్సరం యాటలను కోసి గ్రామదేవతలకు బలిస్తారు. గ్రామ ప్రజలు సురక్షితంగా ఆయురారోగ్యాలతో ఉండాలని,పిల్లలకు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామ దేవతలు కాపాడుతాయని గ్రామస్తులు నమ్మకం. నేపథ్యంలో ప్రతి ఏటా వనభోజనాలకు వెళుతూ ఉంటారు.

## జూలై 11
# భోళా శంకర్ సెకండ్ సింగిల్



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. మొదటి సింగిల్ చార్‌ట్‌బస్టర్‌గా నిలవగా, టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు మరొక ట్రీట్ రెడీ అయ్యింది. ఈ చిత్రం సెకండ్ సింగిల్ 'జామ్ జామ్ జజ్జనక' జులై 11న విడుదల కానుంది. ఈ పాట ప్రోమో ఈరోజు సాయంత్రం 4:05 గంటలకు విడుదల కానుంది. పోస్టర్‌లో చిరంజీవి సంప్రదాయ దుస్తులు ధరించి సూపర్ కూల్ గా కనిపిస్తున్నారు. టైటిల్, పోస్టర్ ఈ పాట మెగా డ్యాన్స్ ట్రీట్ గా ఉండబోతుందని సూచిస్తోంది. ఈ చిత్రానికి మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. డడ్లీ డీవోపీగా పని చేస్తున్నారు. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగ్స్ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా, ఎ.ఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. భోళా శంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

# వెకేషన్లో కాజల్

ఒకప్పుడు పెళ్లైన హీరోయిన్స్ కి అవకాశాలు రావడం చాలా కష్టంగా ఉండేది. కానీ ఇప్పుడు పెళ్లైన హీరోయిన్స్ కి కూడా డిమాండ్ తగ్గట్లేదు. పెళ్లికి యాక్టింగ్ కి అసలు సంబంధం లేదని క్లారిటీ వచ్చేశారు. అందుకే ఈమధ్య పెళ్లైన హీరోయిన్స్ కూడా కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ కెరీర్ లో బిజీ అవుతున్నారు. అలాంటి వారిలో ప్రస్తుతం పెళ్లి తర్వాత సినిమాలు చేస్తూ తన ఫ్యాన్స్ ని ఎంటర్టైన్ చేస్తున్న కాజల్ గురించి చెప్పకోవాలి. స్నేహితుడు ప్రియుడు గౌతం కిచ్లుతో మ్యారేజ్ ఆ వెంటనే బిడ్డకు జన్మనిచ్చిన కాజల్ రెండేళ్లు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. ప్రస్తుతం మళ్లీ అమ్మడు వరుస సినిమాలతో బిజీ అవుతుంది. తెలుగులో కాజల్ కి ఇప్పటికీ మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే సీనియర్ హీరోలతో పాటుగా ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో అలరిస్తుంది. ప్రస్తుతం కాజల్ బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాలో నటిస్తుంది. బాలయ్య సినిమాలో కాజల్ క్యారెక్టర్ కూడా మంచి స్కోప్ ఉన్నదే అని తెలుస్తుంది. ఇక మరోపక్క సత్యభామ అంటూ ఒక లేడీ ఓరియెంటెడ్ కథతో వస్తుంది కాజల్. ఇంతవరకు తను చేయని యాక్షన్ మోడ్ లో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తుంది. సత్యభామ టీజర్ తోనే కాజల్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే మరోపక్క విహార యాత్రలు చేస్తూ ఎంజాయ్ చేస్తుంది కాజల్. లేటెస్ట్ గా అమ్మడు తన జాలీ ట్రిప్ కి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇంతకీ కాజల్ విహార యాత్రకు ఎక్కడకు వెళ్లింది అంటే టర్కీ అని తెలుస్తుంది. టర్కీ లోని బాస్పరస్ బీచ్ లో అమ్మడు నేచర్ ని ఎంజాయ్ చేస్తుంది.





# కౌంటౌన్ స్టార్ట్ 'జవాన్' ప్రివ్యూ

ఎంటైర్ ఇండియా ఎంతో ఆసక్తిగా గమనిస్తోన్న భారీ బడ్జెట్ మూవీ 'జవాన్'. ప్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న 'జవాన్' ప్రివ్యూకి డేట్, టైమ్ ఖరారైంది. జూలై 10, ఉదయం 10 గంటల 30 నిమిషాలకు రిలీజ్ చేస్తున్నట్లు కింగ్ ఖాన్ షారూక్ తన సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ప్రకటనతో అభిమానులు, ప్రేక్షకుల అంచనాలు రెట్టింపు అయ్యాయి. 'జవాన్' సినిమాను ప్రకటించినప్పటి నుంచి ఈ మూవీ ఎలా ఉండబోతుందా? అసలు షారూక్ ఖాన్ స్టార్ డమ్‌ను అట్లీ ఎలా చూపించబోతున్నారు? అసలు సినిమా అన్నీ వర్గాలను ఆకట్టుకుంటుందా? అని అందరూ చర్చించుకుంటున్నారు. సినీ ప్రేక్షకులు, మీడియా వర్గాలన్నీ ఆసక్తిగా ఎదురు చూస్తున్న తరుణంలో ప్రివ్యూ డేట్, టైమ్ ప్రకటించారు. దీంతో సినిమాపై జాతీయ స్థాయిలో సోషల్ మీడియా సహా ఇతరత్రా వాటిలో వార్తలు వైరల్ అవుతున్నాయి. క్యాలెండర్‌లో జవాన్ ప్రివ్యూ డేట్‌ను మార్క్ చేసుకోండి. మాతో పాటు కౌండట్ డౌన్‌లో అందరూ భాగస్వామ్యం కావాలని మేకర్స్ ప్రేక్షకులకు తెలియజేశారు. ఇప్పటి వరకు షారూక్ ఖాన్‌ను సిల్వర్ స్క్రీన్‌పై చూడని విధంగా చూడబోతున్నారు. ఈ సినిమాటిక్ జర్నీ ప్రేక్షకులకు ఓ అద్భుతమైన అనుభూతిని అందిచనుందనటంలో సందేహం లేదు. మరింత ఎగ్జయిట్‌మెంట్, అప్‌డేట్స్ కోసం ఎదురు చూసేలా ప్రివ్యూ డేట్ అనౌన్స్‌మెంట్ సిద్ధం చేసింది.



# 'Mr ఇడియట్' టైటిల్ పోస్టర్.. ప్రీ లుక్ విడుదల

మాస్ మహరాజ్ రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న చిత్రానికి 'Mr ఇడియట్' అనే టైటిల్ ఖరారు. సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందD' చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తోన్న సినిమా ఇది. ఆదివారం ఈ సినిమా టైటిల్ పోస్టర్, ప్రీ లుక్‌ను మాస్ మహారాజా రవితేజ ఆవిష్కరించారు. నా కెరీర్‌లో 'ఇడియట్' సినిమాకు ఎంత ప్రాముఖ్యత ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మా రఘు కొడుకు మాధవ్ 'Mr ఇడియట్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. నాలాగే తనకు కూడా ఈ మూవీ బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలవాలని కోరుకుంటున్నాను'' అని టీమ్‌కి అభినందనలు చెప్పారు రవితేజ. చిత్ర నిర్మాత నిర్మాత జె జే ఆర్ రవిచంద్ మాట్లాడుతూ ''మాస్ మహారాజా రవితేజగారి చేతుల మీదుగా మా 'Mr ఇడియట్' సినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్, ప్రీ లుక్ లాంచ్ కావటం చాలా సంతోషంగా ఉంది. రవితేజగారు ఇడియట్‌గా మెప్పించారు. ఇప్పుడు వాళ్లబ్బాయి మాధవ్ 'Mr ఇడియట్'గా రాబోతన్నారు. టైటిల్ చూడగానే ఆయన హ్యాపీగా ఫీలయ్యారు. ఈ నెలాఖరు నాటికి షూటింగ్ అంతా పూర్తవుతుంది. డైరెక్టర్ గౌరి సహా ఇతర టెక్నీషియన్స్, నటీనటుల సపోర్ట్‌తో సినిమాను అనుకున్న టైమ్‌కి పూర్తి చేస్తున్నాం. సినిమా చక్కగా వస్తుంది. నవంబర్‌లో విడుదల చేయాలని అనుకుంటున్నాం' అన్నారు.

# 'హూ' పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి



జెడి చక్రవర్తి, శుభ రక్ష, నిత్య హీరో హీరోయిన్స్ గా తెరకెక్కిన చిత్రం ' 'హూ'. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా డబ్బింగ్, ఎడిటింగ్, వంటి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రెడ్డమ్మ బాలాజీ. కే మాట్లాడుతూ జెడి చక్రవర్తి స్వీయ దర్శకత్వంలో తెలుగు, కన్నడ భాషల్లో రూపుదిద్దుకున్న ఎమోషనల్ థ్రిల్లర్ మూవీ 'హూ'.ఈ చిత్రంలో జెడి చక్రవర్తి గారి నటన చాలా వైవిధ్యంగా ఉంటుంది. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెన్సార్ కి రెడీ అవుతుంది. సంగీతం పరంగా ఈ చిత్రం కచ్చితంగా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని ఈ చిత్ర నిర్మాతలు తెలిపారు.



# ఆ మాటలను కొట్టిపారేసిన కృతి శెట్టి

ఉప్పెన చిత్రంతో టాలీవుడ్ వెండితెరకు పరిచయమై కొద్దికాలంలోనే ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించిన నటి కృతి శెట్టి. గత కొన్ని రోజులుగా కృతి శెట్టి ఇంటర్వ్యూ అంటూ పలు కథనాలు మీడియాలో దర్శనమిస్తున్నాయి.

ఓ స్టార్ హీరో కొడుకు తనను స్నేహం పేరిట వేధిస్తున్నాడని, ఎక్కడికి వెళ్లినా తోడు రమ్మంటున్నాడని కృతి శెట్టి చెప్పినట్టు ఆ కథనాల్లో పేర్కొన్నారు.

ఈ కథనాలపై నటి కృతి శెట్టి స్పందించారు. ఈ వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. తానెప్పుడూ అలా చెప్పలేదని కొట్టిపారేశారు. ఈ పుకార్లను పట్టించుకోకూడదని భావించానని, కానీ తప్పుడు ప్రచారం తీవ్రస్థాయిలో జరుగుతుండడంతో స్పందించక తప్పలేదని వివరణ ఇచ్చారు.

అవన్నీ నిరాధారమైన వార్తలని, వాటిని ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు కృతి శెట్టి ట్వీట్ చేశారు. ఇలాంటి తప్పుడు కథనాలు వండి వార్చడం ఆపేయాలని ఆయా మీడియా సంస్థలకు హితవు పలికారు.

# 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి బర్త్ డే స్పెషల్.. రిషబ్ శెట్టి ఫౌండేషన్ ప్రారంభం



గత ఏడాది విడుదలైన కన్నడ చిత్రం 'కాంతార' అక్కడ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ కావటంతో పాటు హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదలై అన్నీ భాషల్లో ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమాలో హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన రిషబ్ శెట్టి టాక్ ఆఫ్ ది ఇండియన్ ఇండస్ట్రీగా మారారు. ఇప్పుడు ఆయన 'కాంతార 2' సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. జూలై 7న రిషబ్ శెట్టి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన సతీమణి ప్రగతి రిషబ్ శెట్టి ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బెంగుళూరులో రిషబ్ పుట్టినరోజు వేడులకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రిషబ్ శెట్టి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ''పల్లెటూరి నుంచి కలల్ని మూటగట్టుకుని సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన కుర్రాడిని నేను. ఇవాళ మీ అందరి ఆదరాభిమానాలు చూరగొన్నందుకు చాలా ఆనందంగా ఉన్నాను. కన్నడ ప్రేక్షకులు ఆదరించడం వల్లనే ఈ సినిమా గ్లోబల్ సినిమా అయింది. ఈ ఈవెంట్ ఆర్గనైజ్ చేసిన ప్రమోద్ శెట్టికి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు'' అని అన్నారు. ప్రమోద్ శెట్టి మాట్లాడుతూ ''చాలా ఏళ్లుగా కర్ణాటకలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు రిషబ్ శెట్టి తనవంతు సాయం చేస్తూనే ఉన్నారు. ఆ విషయాన్ని ఎప్పుడూ మీడియాతో పంచుకోలేదు'' అని అన్నారు. రిషబ్ శెట్టి సతీమణి ప్రగతిశెట్టి ఇదే వేదిక మీద కీలక ప్రకటన చేశారు. రిషబ్ శెట్టి ఫౌండేషన్‌ని ఆమె అనౌన్స్ చేశారు. విద్యా ప్రాముఖ్యతను చాటడానికి ఈ ఫౌండేషన్‌ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తన భర్తకు పుట్టినరోజు కానుకలు అందుకోవడం నచ్చదని తెలిపారు.



# జూలై 12న 'బిగ్ డాడీ'

కరుణడ చక్రవర్తి డా శివరాజ్ కుమార్ హీరోగా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ గా ప్యాన్ ఇండియా లెవెల్ లో రూపొందుతోన్న చిత్రం ఘోస్ట్. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించచుకున్న దర్శకుడు శ్రీని ఘోస్ట్ చిత్రానికి దర్శకుడు. ప్రముఖ రాజకీయనాయకుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఘోస్ట్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఘోస్ట్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. ఘోస్ట్ టీజర్ ను బిగ్ డాడీ పేరుతో జూలై 12 న విడుదల చేయనున్నారు. బిగ్ డాడీ అనౌన్స్మెంట్ ను స్ట్రైకింగ్ పోస్టర్ తో ప్రకటించారు. శివరాజ్ కుమార్ గన్ తో సీరియస్ లుక్ తో ఉన్న పోస్టర్ ఆకట్టుకుంటోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.